


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం,
మార్చి 6, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-



## పదేళ్లూ బీజేపీ సర్కార్ చేసిందేంటి?

హైదరాబాద్: గతంలో ప్రధాని మోదీ, బీజేపీ నేతలు అమిత్ షా, జేపీ నడ్డా తెలంగాణకు వచ్చిన ప్రతిసారీ కాళేశ్వరం ప్రాజెక్టు బీఆర్ఎస్‌కు ఏటీఎంగా మారిందని ఆరోపించేవారని.. మరి ఇన్నేళ్లూ ఎలాంటి చర్యలు తీసుకోలేదేమని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై రాష్ట్ర ప్రభుత్వం సీబీఐ విచారణకు ఆదేశించాలంటూ బీజేపీ నేతలు చేస్తున్న డిమాండ్‌ను ఆయన తప్పుబట్టారు. గత పదేళ్లలో కేంద్రం ఎందుకు సీబీఐ విచారణకు ఆదేశించలేదని నిలదీశారు. కాళేశ్వరం బ్యారేజీల డిజైన్లు, నిర్మాణంపై అధ్యయనం కోసం కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ) మాజీ చైర్మన్ జె.చంద్రశేఖర్ అయ్యర్

(మిగతా 2వ పేజీలో)

# మా ప్రభుత్వాన్ని పడగొడతారట! : రేవంత్‌రెడ్డి



- కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో కేడీ అంటున్నారు
- 'పాలమూరు ప్రజాదీవెన' బహిరంగసభలో సీఎం రేవంత్‌రెడ్డి
- బీఆర్ఎస్, బీజేపీలవి దుర్మార్గపు రాజకీయాలు
- మేం బాధ్యతతో వ్యవహరిస్తుంటే.. సన్నాసుల్లా విమర్శిస్తున్నారు
- రాష్ట్రానికి సహకరించకపోతే కేంద్రానికి చాకిరేవు పెడతా..
- రాష్ట్రంలో పదేళ్లూ మేమే అధికారంలో ఉంటాం..
- మమ్మల్ని టచ్ చేస్తే.. మానవబాంబులై పేలుస్తాం
- తమ 90 రోజుల పాలనపై రెఫరెండానికి సిద్ధమన్న రేవంత్

మహబూబ్‌నగర్: రాష్ట్రంలో కాంగ్రెస్ మూడు నెలలు, ఆరు నెలలు మాత్రమే అధికారంలో ఉంటుందంటూ కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో కేడీ అంటున్నారని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. ఏం అన్యాయం చేశామని కాంగ్రెస్ సర్కారును కూల్చుతామని అంటున్నారని నిలదీశారు. ఎవరినైనా ఎదుర్కొంటామని, తెలంగాణ గడ్డపై కాంగ్రెస్ పదేళ్లపాటు అధికారంలో ఉంటుందని చెప్పారు. తమను టచ్ చేస్తే అగ్నికణికలై, మానవ బాంబులై పేలుస్తామని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్, బీజేపీల దుర్మార్గపు రాజకీయాలకు పాతరేయాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ 90 రోజుల పాలనపై రెఫరెండానికి సిద్ధంగా ఉన్నామన్నారు. బుధవారం మహబూబ్‌నగర్‌లోని ఎంవీఎస్ కాలేజీ మైదానంలో కాంగ్రెస్ నిర్వహించిన 'పాలమూరు ప్రజాదీవెన' బహిరంగ సభలో రేవంత్‌రెడ్డి పాల్గొని లోక్‌సభ ఎన్నికల శంఖారావం


(మిగతా 2వ పేజీలో)



## వంద రోజుల్లో ఏం సాధించారు?

హైదరాబాద్: వందరోజుల పాలనలో సీఎం రేవంత్‌రెడ్డి సాధించిందేముందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే టి.హరీశ్‌రావు ప్రశ్నించారు. నన్ను చూసి, వందరోజుల పాలన చూసి ఓటేయాలని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని, ఆయన పాలనలో ఏముందని ఎద్దేవా చేశారు. ఇప్పటివరకు సీఎంగా రేవంత్‌రెడ్డి అటు ప్రజలను, ఇటు కాంగ్రెస్ పార్టీని సైతం మోసం చేశారని ధ్వజమెత్తారు. బుధవారం హరీశ్‌రావు మీడియాతో జరిపిన చిట్‌చాట్‌లో కాంగ్రెస్ పాలనపై విరుచుకుపడ్డారు. వైట్ పేపర్, బ్లాక్ పేపర్ అంటూ సీఎం కాషాయ లవ్ లెటర్ రాశారని విమర్శించారు.మళ్లీ మోదీనే కేంద్రంలో అధికారంలోకి వస్తాడు అన్నట్టుగా రేవంత్ మాట్లాడారని హరీశ్‌రావు పేర్కొన్నారు. 10 రోజుల్లో ఎన్నికల కోడ్ రానుండగా, మోదీని ఎందుకు అంత పొగడడమని నిలదీశారు. గుజరాత్ మోడల్ నిరంకుశమని రాహుల్ అన్న విషయాన్ని గుర్తు చేస్తూ... రేవంత్ మాత్రం

(మిగతా 2వ పేజీలో)



## తెలంగాణకు అమిత్‌షా.. భారీ సభకు బీజేపీ ప్లాన్

ఢిల్లీ/హైదరాబాద్: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కేంద్రమంత్రులు, బీజేపీ అగ్ర నేతలు తెలంగాణపై ఫుల్ ఫోకస్ పెట్టారు. ఈ క్రమంలోనే కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా తెలంగాణలో? పర్యటించనున్నారు. దీంతో, రాష్ట్రంలో రాజకీయంగా మరోసారి ఆసక్తికరంగా మారింది. వివరాల ప్రకారం.. తెలంగాణలో మెజార్టీ లోక్‌సభ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా బీజేపీ భారీ వ్యూహరచన చేస్తోంది. ఇందులో భాగంగానే ప్రధాని మోదీ తెలంగాణలో? పర్యటించి ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. ఇక, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా కూడా తెలంగాణకు రానున్నారు. ఈనెల 12వ తేదీన అమిత్ షా తెలంగాణలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా బీజేపీ బూత్ కమిటీ అధ్యక్షులు, ఆపై స్థాయి కార్యకర్తలతో సమావేశం కానున్నారు. ఈ నేపథ్యంలో బీజేపీ శ్రేణులు నగరంలోని ఎల్బీ స్టేడియంలో భారీ సభకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## నేడు కాంగ్రెస్ అభ్యర్థుల ప్రకటన!

- తుది అంకానికి చేరిన ఎంపిక కసరత్తు
- ఢిల్లీలో భేటీ కానున్న కేంద్ర ఎన్నికల కమిటీ
- వీలైతే నేడు లేదా రేపు రాష్ట్రంలోని అన్ని స్థానాలకు అభ్యర్థుల ప్రకటన..
- కనీసం 8 నుంచి 10 స్థానాలకైనా ఖరారు
- సీఈసీ భేటీకి హాజరు కానున్న రేవంత్, భట్టి, ఉత్తమ్ తదితరులు

2లో



## బీఆర్ఎస్‌కు కోనప్ప గుడ్‌బై..!

### సెక్రటేరియట్‌లో మంత్రి పొంగులేటితో భేటీ

హైదరాబాద్: బీఆర్ఎస్ నేత, సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప బుధవారం ఉదయం తెలంగాణ సెక్రటేరియట్‌లో రాష్ట్ర రెవెన్యూ,సమాచార మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చాంబర్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా అక్కడున్న మీడియా ప్రతినిధులతో ఆయన ముచ్చటించారు. కార్యకర్తలతో మాట్లాడి అభిప్రాయాలు తీసుకున్న తర్వాత తన రాజకీయ భవిష్యత్తుపై నిర్ణయం తీసుకుంటానని చెప్పారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో బీఆర్ఎస్, బీఎస్పీ పొత్తుపెట్టుకుంటున్నట్లు మంగళవారం రెండు పార్టీల అధ్యక్షులు ప్రెస్‌మీట్‌లో ప్రకటించిన విషయం తెలిసిందే. బీఎస్పీతో పొత్తు విషయంలో అసంతృప్తికి గురైన కోనప్ప బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ప్రచారం జోరందుకుంది. ఈ క్రమంలోనే కోనప్ప సచివాలయానికి వచ్చి సీఎం రేవంత్ మంత్రి వర్గంలో కీలక మంత్రిగా పేరున్న పొంగులేటితో భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది.



కాగా, గత ఏడాది జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీ తెలంగాణ చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సిర్పూర్ నుంచి కోనప్పపై పోటీ చేసిన విషయం తెలిసిందే. బీఆర్ఎస్, బీఎస్పీ పొత్తు కొనసాగితే తన రాజకీయ భవిష్యత్తుకు ప్రమాదం అని

(మిగతా 2వ పేజీలో)

## TSPSC

### గ్రూప్ 1, 2, 3 పరీక్షల షెడ్యూల్ విడుదల

2లో

## బీజేపీ నేతలతో టచ్‌లో హరీష్‌రావు

:: మంత్రి కోమటిరెడ్డి



2లో

# లోకకళ్యాణం కొరకే దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్టాపన

సిద్ధ గురువు మహర్షి రమణానంద












చౌటుప్పల్, వార్త మిర్రర్ : లోక కళ్యాణం కొరకే 35 దేవతా విగ్రహమూర్తుల, 45 తాంత్రిక సిద్ధ గురువుల 80 విగ్రహాలను ప్రతిష్టించామని సిద్ధ గురువు మహర్షి రమణానంద తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా, నాగిరెడ్డి పల్లి,శివ శక్తి శిరిడిసాయి అనుగ్రహ మహాపీఠం రమణేశ్వరం ఆవరణలో బుధవారం ప్రతిష్ఠించిన తాంత్రిక శివలింగాలకు, దేవతా విగ్రహమూర్తులకు హవనం చేసి ఆయన పూర్ణాహుతి సమర్పించారు. మండపారాధన చేసి దేవతలకు ఉద్వాసనం చేశారు. సుముహూర్తంలో ప్రతిష్ఠించిన తాంత్రిక శివలింగాలకు, దేవతామూర్తులకు మంత్రజలంతో ప్రాణ ప్రతిష్ఠ చేసి కళాన్యాసం గావించి బలిప్రదానంతో నేత్రోన్మీలనం చేసి కుంభాభిషేకం విగ్రహ దాతలు మరియు మహర్షివారు చేశారు. విగ్రహమూర్తులకు, శివలింగాలకు విశేష అలంకరణచేసి భక్తులకు ప్రత్యేక దర్శనం అవకాశం కల్పించారు. ఈ ప్రతిష్ఠలో విగ్రహదాతలుగా పాల్గొన్న భక్తులకు సిద్ధగురు శ్రీరమణానంద మహర్షి వేద ఆశీర్వచనం, సిద్ధగురుఆశీర్వచనంతో అనుగ్రహించారు. రాబోయే కాలంలో లోకంలో ఎటువంటి అరిష్టాలు కలుగకుండా ప్రజలు, అన్ని జీవులు సుభిక్షంగా ఉండాలనే సంకల్పంతో మహర్షి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాతలందరిపై మంత్ర జల సంప్రోక్షణం చేసి వారి కోరికలన్నీ నెరవేరాలని, ఆయురారోగ్యాలతో క్షేమంగా జీవితము గడపాలని, ఆధ్యాత్మికంగా ప్రగతి సాధించాలని ప్రత్యేక ఆశీర్వచనము చేసారు. మహర్షి అవభృత స్నానంతో ప్రతిష్టలు అంగరంగ ముగిసాయి. తాంత్రిక శివలింగాలకు, దేవతా విగ్రహాలకు ధూప దీప నైవేద్యములను సమర్పించి, అందరికి తీర్థ ప్రసాదములు వితరణ చేశారు. విశేష పదార్థాలతో చేసినవంటకాలతో అన్నదానం చేశారు.

# గురు నానక్ విద్య సంస్థలో రిజర్వు బ్యాంకు అఫ్ ఇండియా జాతీయస్థాయిలో అవగాహన సదస్సు

### డిజిటల్ ట్రాన్సాక్షన్స్, సైబర్ ఫ్రాడ్స్, ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ అంశాలపైన జాతీయ స్థాయిలో అవగాహన సదస్సు






వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి మార్చి 6 : ఇబ్రహీంపట్నం సమీపంలోని గురు నానక్ విద్యాసంస్థలో రిజర్వు బ్యాంకు అఫ్ ఇండియా ఆధ్వర్యంలో "డిజిటల్ ట్రాన్సాక్షన్స్, సైబర్ ఫ్రాడ్స్ మరియు ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్" అనే అంశాలపైన సిబ్బందికి, విద్యార్థులకు జాతీయ స్థాయిలో అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిజర్వు బ్యాంకు అఫ్ ఇండియా హైదరాబాద్ నుండి చీఫ్ జనరల్ మేనేజర్ అనుజ్ రంజన్ తన సిబ్బందితో పాల్గొని పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా కార్యక్రమ ముఖ్య ఉద్దేశాన్ని తెలియచేయడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కంప్యూటరును సాధనంగా లేదా నేరాలకు పాల్పడే మార్గంగా ఉపయోగించే నేరపూరిత చర్యలు అన్ని కూడా సైబర్ నేరాల కిందకు వస్తాయని, సైబర్ క్రైమ్ అనేది కంప్యూటర్ ఆధారిత నేరం. కంప్యూటర్, కంప్యూటర్ నెట్వర్క్, నెట్వర్క్ డివైజులను లక్ష్యంగా చేసే దాడి లేదా నేరపూరిత చర్యను సైబర్ క్రైమ్ అంటారు. అక్రమంగా డబ్బు సంపాదించాలనుకునే సైబర్ నేరగాళ్లు, హ్యాకర్లు ఇలాంటి నేరాలకు పాల్పడతారని, వ్యక్తులు లేదా సంస్థలు ఒక ప్రణాళిక ప్రకారం ఉమ్మడి లక్ష్యం కోసం ఈ రకమైన మోసాలు చేయాలనుకుంటారని చెపుతూ ప్రస్తతము మన దేశంతోపాటుగా ప్రపంచ దేశాలు ఈ సైబర్ నేరాల బారినపడుతూ విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటున్న సందర్బంగా ఆయాదేశాలు ఇందుకు సంబంధించి కఠినమైన శిక్షలు విధిస్తున్నాయని, అసలు సైబర్ నేరం అంటే ఏమిటి అనేదానిపై అయన మాట్లాడుతూ కంప్యూటర్ సిస్టమ్స్ లేదా నెట్వర్కను అక్రమంగా, అనధికారంగా యాక్సెస్ చేయడం లేదా హ్యాకింగ్ చేయడం, ఎలక్ట్రానిక్ రూపంలో ఉన్న సమాచారాన్ని దొంగిలించడం, ఈ మెయిల్ బాంబింగ్, సలామి ఎటాక్, సర్వీస్ ఎటాక్ ను అడ్డుకోవడం, వైరస్ లేదా వార్మ్ దాడులు, లాజిక్ బాంబ్స్, ఇంటర్నెట్ టైమ్ తెఫ్ట్ అన్ని వివిధ రూపాల్లో జరిగే సైబర్ నేరాలు అని ఇవే కాకుండా సంఘ వ్యతిరేక శక్తులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేసే సైబర్ టెర్రరిజం మరొకటి. ఇంకా వ్యక్తులను లక్ష్యంగా చేసుకునే సైబర్ పోర్నోగ్రఫీ, సైబర్ స్టాకింగ్, సైబర్ డిఫమేషన్, ఆస్తులను లక్ష్యంగా చేసుకునే ఆన్లైన్ గ్యాంబ్లింగ్, మేధో సంపత్తి హక్కుల ఉల్లంఘన, ఫిషింగ్, క్రెడిట్ కార్డు మోసాలు వంటివి కూడా సైబర్ నేరాలుగానే చెపుతూ, వినియోగదారుని పేరు, పాస్వర్డ్, క్రెడిట్ కార్డ్ వివరాలు వంటి సున్నితమైన సమాచారాన్ని దొంగిలించడానికి చేసే మోసపూరిత చర్యను ఫిషింగ్ అంటారని, వీటన్నింటికీ ఇండియన్ పీనల్ కోడ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్, 2000 కింద చట్ట ప్రకారం అన్ని రకాల సైబర్ నేరాలకు శిక్షలు అమల్లో ఉన్నాయి అని చెపుతూ, ఇంటర్నెట్ వంటి ఎలక్ట్రానిక్ మాధ్యమాల ద్వారా వేధింపులకు గురిచేయడాన్ని సైబర్ స్టాకింగ్ అంటారని, సోషల్ ఇంజనీరింగ్ పద్ధతులు లేదా ఫిషింగ్ వంటి అధునాతన సాంకేతిక పద్ధతులను ఉపయోగించడం ద్వారా మోసగాళ్లు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న బ్యాంకు అకౌంట్లలో డబ్బు దోచుకోగలరని అందుకే డిజిటల్ లావాదేవీలు చేస్తున్నప్పుడు ఒకటికి రెండు సార్లు అలోచించి చేయాలనీ అయన వివరించారు. సైబర్ దాడులకు గురైనవారు సైబర్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ సెల్ కు 1930 ద్వారా ఫిర్యాదు చేసి తక్షణ సహాయాన్ని పొందాలని చెప్పారు. విద్యాసంస్థల వైస్ చైర్మన్ శ్రీ గగన్ దీప్ సింగ్ కోహ్లీ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ హెచ్ ఎస్ సైని తమ సందేశాల ద్వారా రిజర్వు బ్యాంకు అఫ్ ఇండియా ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని తమ కళాశాలలో నిర్వహిస్తున్నందుకు యాజమాన్యం సిబ్బంది మరియు విద్యార్థుల తరపున వారికి కృతజ్ఞతలు తెలుపుతూ బ్యాంకు సిబ్బంది ఇచ్చిన విలువైన సమాచారాన్ని దృష్టిలో పెట్టుకుని డిజిటల్ లావాదేవీలు జరపాలని అదేవిదంగా ఈ సమాచారాన్ని అందరికి తెలిసేలా తమవంతు ప్రయత్నం చేయాలనీ ఆశాభావం వ్యక్తం చేసారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ కే వెంకటరావు , ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ శ్రీనాథ రెడ్డి, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ పీ పార్థసారధి మరియు యెన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# పట్నం బస్‌స్టేషన్‌లో అంతర్జాతీయ మహిళాదినోత్సవ ఉత్సవాలు



వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి మార్చి 6 : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఇబ్రహీంపట్నం బస్ స్టేషన్ ఆవరణలో మహిళా కండక్టర్లు,మహిళా ప్రయాణికులు, ఉద్యోగుల కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం జరిగినది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇబ్రహీం పట్నం మండల రెవెన్యూ ఆఫీసర్ శ్రీమతి బి సునీత హాజరైనారు. అదే విధంగా డిపో మేనేజర్ వెంకట నరసప్ప, అధ్యక్షత వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ జి సరస్వతి , అసిస్టెంట్ ఇంజనీర్ సత్తయ్య , సూపరిండెంట్ చంద్రశేఖర్, వెల్ఫేర్ కమిటీ మెంబర్ వై వి రెడ్డి, మల్లికా బేగం, ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళా కండక్టర్లను, ప్రతినిత్యం బస్సులలో ప్రయాణించు మహిళలను శాలువా మరియు ప్రశంసా పత్రాలతో ముఖ్య అతిథి ఎమ్మార్వో బి సునీత సత్కరించడం జరిగినది.



# బిజెపి సికింద్రాబాద్ అసెంబ్లీ జాయింట్ కన్వీనర్‌గా రాజేష్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 6 ....మెట్టుగూడ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకుడు బిజెపి రాజేష్ సికింద్రాబాద్ అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ గా నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్ గౌడ్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ తనకు పదవి రావడానికి కృషిచేసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్ గౌడ్ లకు కృతజ్ఞతలన్నారు.



# ఆలేరు పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేసిన రాచకొండ పోలీస్ కమిషనర్

ఆలేరు వార్త మిర్రర్ మార్చి 06: ఆలేరు పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన రాచకొండ పోలీస్ కమిషనర్, రాచకొండ కమిషనరేట్ పరిధిలో పోలీసు స్టేషన్లలో సిబ్బంది పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి కమిషనర్ తరుణ్ జోషి ఐపిఎస్. బుధ వారం రోజు యాదాద్రి జోన్ పరిధిలోని యాదగిరి గుట్ట పోలీస్ స్టేషన్, యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామీ దేవాలయం కంట్రోల్ రూమ్, ఆలేరు పోలీస్ స్టేషన్ ను సందర్శించడం జరిగింది.



# ఉరి వేసుకొని యువకుడి ఆత్మహత్య

పీ. ఏ.పల్లి మార్చి 06 వార్త మిర్రర్ : పీ.ఏ.పల్లి మండలంలోని పడమటితండాలో నివాసముంటున్న రామావత్ భగవాన్ (31) ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్ప డ్డాడు. ఇతని తల్లిదండ్రులు చిన్నతనంలో చనిపో యారు.హైదరాబాద్‌లో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. బంధువులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి.. ప్రేమ వ్యవహారమే ఉరి వేసుకొవ డానికి ఆత్మహత్య చేసుకోవడానికి కారణం కావచ్చు అని ఆరోపిస్తున్నారు.పోలీసులు సంఘటన స్థలానికి కేరుకొని కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు..

# ఎన్ని ఇబ్బందులైన నిజాం షుగర్ ఫ్యాక్టరీని పునఃప్రారంభిస్తాం

### విలువ ఆధారిత పరిశ్రమగా ముందుకు తీసుకెళ్తాం

### బీఆర్ ఎస్ ప్రభుత్వం చెరుకు రైతులను నిర్లక్ష్యం చేసిందని విమర్శ

### రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### ప్రభుత్వ పాలనలో మార్పు చూపిస్తాం

### జగిత్యాలలో ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి



వార్త మిర్రర్: జగిత్యాల ప్రతినిధి : మార్చి 6:ఎన్ని ఇబ్బందులు, అడ్డంకులు ఎదురైన కాంగ్రెస్ పార్టీఎన్నికల మేనిఫెస్టోలో ప్రధాన అంశంగా పేర్కొన్న నిజాం షుగర్ ఫ్యాక్టరీలను పునఃప్రారంభించి తీరుతామని రాష్ట్ర ఐటి పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తేల్చిచెప్పారుజగిత్యాలలో ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ లు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మీన్ భాషాలతో కలిసి మంత్రి శ్రీధర్ బాబు విలేకరులతో మాట్లాడారుచెరుకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు గాను ఫ్యాక్టరీ పునఃప్రారంభం చేస్తామని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సూచన మేరకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టామని మంత్రి శ్రీధర్ బాబు గుర్తు చేశారుమేనిఫెస్టోలో పెట్టిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారునిజాం షుగర్ ఫ్యాక్టరీని పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాడనికి ప్రభుత్వం ఒక కమిటీని వేసిందని ఆ కమిటి చెరుకు రైతులు అధికారులతో చర్చలు నిర్వహించారని అన్నారుఅంతేకాకుండా ఇంతవరకు నిజాం షుగర్ ఫ్యాక్టరీని నడిపిన యాజమాన్యంతో సమస్యను అధిగమించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించి ముందడుగు వేశామని స్పష్టం చేశారుగత బీఆర్ ఎస్ ప్రభుత్వం చెరుకు రైతులను, అధికారులను లెక్కచేయకుండా నష్టపర్చిందని మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారుబీఆర్ ఎస్ ప్రభుత్వ నిర్వాకం వల్ల చెరుకు రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తంచేశారు.గత ప్రభుత్వంఒంట్టేద్దు పోకడతో చెరుకు రైతుల జీవితాల్లో చీకటి నింపిందని,కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్యాక్టరీని తెరిపించి చెరుకు రైతుల జీవితాల్లో వెలుగులు నింపుతామన్నారు నిజాం షుగర్ ఫ్యాక్టరీని పునఃప్రారంభించడంతో పాటు ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని దీన్ని విలువ ఆధారిత పరిశ్రమగా ముందుకు తీసుకెళ్తామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారుప్రజలు ఎన్నికల్లో మార్పు కోరారని దానికనుగుణంగానే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పాలనలో తప్పకుండా మార్పు చూపిస్తామని శ్రీధర్ బాబు తెలిపారు సమావేశంలో జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ కాంగ్రెస్ యకులు విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి గిరి నాగభూషణం శంకర్ కొత్త హన్ మన్సూర్ గాజంగి నందయ్య,గుంటి జగదీశ్వర్, తాటిపర్తి శోభారాణి కె. దుర్గయ్య, జున్ను రాజేందర్, నక్క జీవన్ నేహాల్ మున్నా చిట్ల అంజన్న ఆకుల నాగరాజు రేపల్లె హరికృష్ణ దారం ఆదిరెడ్డి మొగిలి గిరిధర్ పుప్పాల అశోక్ కమాటల శ్రీనివాస్ పిప్పరి అనిత, చిట్ల లత వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## టి యు ఎఫ్. నియోజకవర్గ అధ్యక్షులుగా జోగు అంజయ్య నియామకం

వలిగొండ వార్త మిర్రర్ మార్చి 6యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నియోజకవర్గ తెలంగాణఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడిగా జోగు అంజయ్యను రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ నియామక పత్రం బుధవారం అందజేశారు.ఈ సందర్భంగా జోగు అంజయ్య మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన పెద్దలు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ కు కృతజ్ఞతలు తెలిపారు తెలంగాణ ఉద్యమకారుల హక్కుల కోసం పనిచేస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ బలవంత రెడ్డి ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్ రెడ్డి శ్రీనివాస్ రాజు వలిగొండ టి యు ఎఫ్ మహిళా అధ్యక్షురాలు గంధమల్ల,మల్లమ్మ,ప్రధాన కార్యదర్శి,బొడిగె సుదర్శన్ మంటి లింగయ్య మంటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## జీవో 317 బాధిత ఉద్యోగులకు న్యాయం చేయాలి

### మంత్రి శ్రీధర్ బాబుకు పిఆర్టియుటిఎస్ నేతల వినతి

### సమస్య పరిష్కారానికి మంత్రి హామీ

వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా ప్రతినిధి : మార్చి 6:జీవో 317 ప్రకారం కొత్త జిల్లాల వారిగా జరిగిన ఉద్యోగ ఉపాధ్యాయ విభజనలో బాధిత ఉద్యోగ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని రాష్ట్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు యాళ్ల అమర్నాథ్ రెడ్డి ప్రధాన కార్యదర్శి బోయినిపెల్లి ఆనందరావులు బుధవారం వినతి పత్రం అందజేశారుగత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 317 వల్ల ఉద్యోగ ఉపాధ్యాయులు భార్య భర్తలు వేర్వేరు జిల్లాలో పనిచేస్తూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు, అదేవిధంగా స్థానికతను కోల్పోయిన ఉద్యోగ ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు భార్య పిల్లలకు దూరమై మానసిక క్షోభకు గురయ్యారని కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉప సంఘంలో మీరు సభ్యులు కాబట్టి వీలైనంత తొందరలో సమస్యను పరిష్కరించి ఉద్యోగ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని అమర్నాథ్ రెడ్డి ఆనందరావులు కోరారుఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ వీలైనంత తొందరలో ప్రభుత్వానికి నివేదిక అందజేసి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు అలాగే సీనియర్ నాయకులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చాలా సార్లు సూచించిన విధంగా పాత ఉమ్మడి జిల్లాల ప్రకారం జోన్ల ఏర్పాటును కూడా పరిశీలిస్తామని మంత్రి పేర్కొన్నారని తెలిపారు

## మారేడు దళాలు, గోగు పూలు కందమూలాలతో కమనీయంగా అర్పింతుము కపర్దిని



సికింద్రాబాద్ వార్త మిర్రర్ మార్చి 6 ....."అభిషేక ప్రియ: శివ:"ఉష:కాలము నుండి నిశికాల పూజా పర్యంతం ఈశ్వరార్చన చేయుచు ఈప్సితంగా పంచభూతాల సాక్షిగా పంచామృతాలతో అభిషే కింతుము ఆదిదేవున్ని! "త్రయంబకం యజ ామహే"అని అర్థింతుము అపమృత్యు నివారణ చేయుమ నిమృత్యుం జయున్ని!ఉపవాసాది జా గరణలతో తరింతుము జగత్తంతా నిండిన జగదీ శ్వరుని సమీపాన!కపాలమాల ధరించినా కళ్యాణ మాల ధరించినా కానీ అపార కరుణా సింధువే ఆ అపర్ణేశ్వరుడు! గరళ కంఠుడని ఘన తకెక్కిననూ హాలహాల భక్షణతో నీలకంఠునిగానే నిశ్చయుడైనాను నిజముగానే!బిక్షాపాత్ర ధరించి బిక్షమెత్తినా కానీ ప్రపంచానికి అన్నము పెట్టు ఆదిభిక్షువే ఈ అన్న పూర్ణేశ్వరుడు! బూడిద పూసుకున్నా కానీ లోకానికంతటికి ఐశ్వర్యం పంచు పరమ ఈశుడే ఈ రమేశుడు!ఓం నమః శివాయ అను పంచాక్షరములను పలుకంగనే పరమ ప్రీతితో అపారమైన జ్ఞానాన్ని అందించు ఆది శంకరులు!నుదుటిపై భస్మ రేఖలను ధరించినంతనే యమభటులకే నరకం చూపించు భూతనాధ!పంచాంగ్నుల మధ్య తపస్సు చేస్తున్న పార్వతీ దేవిని పరీక్షించ వచ్చి పరిణయ మాడిన పన్నగభూషా!లోక కళ్యాణార్థమై పంచ బాణములు మీపై వేసిన మన్మధున్ని భస్మం చేసిన భస్మాంగధరా!చెంబెడు నీళ్లుపోసి శంభో అనుచు నమక చమకములు పఠించినంతనే,నయనానంద భరితుడవై నవనిధులు ప్రసాదించు నంది వాహనా!గరీబుల ేవుడని ఘనతకెక్కినన గంగాధరా!సాష్టాంగ ప్రణామములు చేస్తున్నాము మహాశివరాత్రి వేళ! నీ లీలలు ఇవీ అని తెలుసుకోలేక!.గుండి శ్రీనివాస్ శర్మ ధర్మపురి 9848986730




## ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### ఎల్ ఆర్ ఎస్ ఉచితంగా అమలు చేయాలి

### ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

కాప్రా వార్త మిర్రర్ మార్చ్06:ఎన్నికల వేళ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.ఉప్పల్ మున్సిపల్ కార్యాలయం వద్ద భారత రాష్ట్ర సమితి పార్టీ పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ వైఖరిని నిరసిస్తూ మహా ధర్నా నిర్వహించారు.మహాధర్నా కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పని తీరుపై విరుచుకుపడ్డారు.ఎన్నికల సమయంలో నగర ప్రజలకు ఎల్ఆర్ఎస్ ను ఉచితంగా అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం,ఎల్ఆర్ఎస్ పేరుతో 20 వేల కోట్ల రూపాయలను దండుకునేందుకు 25 లక్షల కుటుంబాలపై అధిక భారం మోపుతుందన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఉచితంగా చేయాలి, చేసేంతవరకు వదిలిపెట్టమనీ బిఆర్ఎస్ తరపున పోరాడుతమని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి,రాగిడి లక్ష్మారెడ్డి జిహెచ్ఎంసి స్టాండింగ్ మెంబర్,కార్పొరేటర్లు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్,పన్నాల దేవేందర్ రెడ్డి,ప్రభుదాస్,గ్రేటర్ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు సాయిజన్ శేఖర్,గంధం జోష్ణ,మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు,ఉపాధ్యక్షులు,ఉద్యమ నాయకులు,మహిళా నాయకురాలు,కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఏజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి వేడుకలు

వలిగొండ వార్త మిర్రర్ మార్చి 6ం

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పైల్వాన్ పురం గ్రామంలో నూతనంగా మహాశివరాత్రి వేడుకలు ఏ జే ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది.మహా శివరాత్రి వేడుకలు ఆంజనేయ స్వామి దేవాలయంపరిసరాలలో మహాశివరాత్రి ఉత్సవాలు జరపడానికి నిర్ణయించి శివరాత్రి రోజునశివపార్వతులకు అభిషేకాలు కళ్యాణ మహోత్సవం జరుపబడును.శివమాల దీక్షాధారణ చేసి స్వాముల దీక్షా విరమణ కార్యక్రమాలు జరుపబడును.శుక్రవారం రోజున ఉదయం నుండి మహాశివరాత్రి కార్యక్రమాలుప్రారంభమవుతాయి.కావున గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాము.



## ఓయు ఆర్ట్స్ కాలేజ్ ఆవరణలో ఘనంగా తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్(టిఎస్ పి) ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 6... తెలంగాణ తలమాణికం,ఉద్యమ పురిటిగడ్డ ఉస్మానియా విశ్వవిద్యాలయం వేదికగా రాష్ట్ర అధ్యక్షులు బారి అశోక్ యాదవ్ నేతృత్వంలో టిఎస్ పి ఆవిర్భావ సభ సందర్భంగ ప్రొ..గాలి వినోద్ కుమార్,తెలంగాణ ఉద్యమకారులు రాజారాం యాదవ్ చేతుల మీదుగ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమంలో విద్యార్థులు ఎన్నో త్యాగాలు చేసినప్పటికి విద్యార్థులకు తగినంత రాజకీయ ప్రాతినిధ్యం దక్కలేదన్నారు. దళిత,గిరిజన, బలహీన వర్గాల అభ్యున్నతకు సామాజిక తెలంగాణే ధ్యేయంగా విద్యార్థి సంఘాలు పని చేయాల్సిన అవసరం ఉంది అన్నారు.సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బారి అశోక్ యాదవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం నీళ్ళు,నిధులు,నియామకాల పేరిట తెలంగాణ సమాజానికి ద్రోహం చేసిందని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదేవిదానాలు కొనసాగిస్తె టీఎస్ పి ప్రతిపక్ష పాత్ర పోషింస్తుందన్నారు,విద్యార్ధి సమస్యలే పరిష్కారం కాకుండ విద్యార్థులను సమసమాజ%శీ% వైపు సామాజిక తెలంగాణే లక్ష్యంగ టిఎస్ పి మార్గదర్శకం చేస్తుందన్నారు.భవిష్యత్ కార్యచరణను త్వరలో ప్రకటిస్తమని తెలిపారు.. సామాజిక ఉద్యమకారుడు ఓరుగుంటి వెంకటేశ్వర్లు ఈకార్యక్రమంలో విద్యార్థి జేఏసీ నాయకులు నల్లగొండ అంజి, పాల్వాయి నగేష్,ఆజాద్ , చిరంజీవి,ఎన్ఎం శ్రీకాంత్, వలిగొండ నరసింహ,పల్లపు చందు,శివ,నక్క పద్మ,లత, ఏఐఎస్ఎఫ్ ఉదయ్ కుమార్,అంస నామ సైదులు, ఎమ్మెస్ ఎఫ్ వికాస్, సలీం, టి ఎస్ పి నాయకులు వడ్డె గణేష్,వెంపటి సురేష్, వడ్డేపల్లి సందీప్,నూకల మధు,కేలోత్ కిరణ్ ,బెబ్బులిమహేష్, మహేష్, వినోద్, నరేష్ గౌడ్, భరత్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా అభిప్రాయానికి వ్యతిరేకంగాఇథనాల్ ఫ్యాక్టరీ నీ నిర్మించవద్దు

### సీపీఐ సిద్దిపేట జిల్లా కౌన్సిల్ సభ్యులు పోతిరెడ్డి వెంకట్ రెడ్డి

### సీపీఐ బెజ్జంకి మండల కార్యదర్శి బొనగిరి రూపేష్



వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి మార్చి 6 సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని గుగ్గిళ్ల ,పోతారం శివారులో ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చెయ్యకూడదని సీపీఐ సిద్దిపేట జిల్లా కౌన్సిల్ సభ్యులు పోతిరెడ్డి వెంకట్ రెడ్డి మండల కార్యదర్శి బొనగిరి రూపేష్ అన్నారు. బుధవారం రోజున పత్రిక ముఖంగా సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ ఇథనాల్ పరిశ్రమ వల్ల కాలుష్యం పెరిగి మనుషులు, పశువులకు అనారోగ్య బారినపడతారని. ప్రాణాలకే ముప్పు ఏర్పడుతుంది అని. భూ గర్భ జలాలు కాలుషితమాయ్యే అవకాశం ఉందాని వ్యవసాయం నాశనం అవుతుందన్నారు ,ప్రజా అభిప్రాయానికి వ్యతిరేకంగా గ్రామ ప్రజలు ఆ ఫ్యాక్టరీని ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయకూడదు అని నిరసనలు వ్యక్తం చేయడం జరుగుతుందని అన్నారు,ప్రజల అభిప్రాయాలను కాదని పరిశ్రమ ఏర్పాటు చేస్తే సీ పీ ఐ పార్టీ ప్రజల తరుపున నిలబడి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తుందని హెచ్చరించారు.



## ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### ఎల్ఆర్ఎస్ ఫీజులు వసూలు చేయడానికి నిరసనగా బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా

వార్త మిర్రర్, మల్కాజ్‌గిరి :కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ పై మాట తప్పి ప్రజలను మోసం చేస్తుందని మల్కాజ్‌గిరి నియోజకవర్గం టిఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్‌కు ఫీజులు వసూలు చేయడానికి నిరసనగా బుధవారం ఆల్వాల్ సర్కిల్ కార్యాలయం ముందు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ సునీత రాము ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ పేరుతో 20 వేల కోట్లు దండుకునేందుకు 25 లక్షల కుటుంబాలపై ఆర్థిక భారం వేస్తుందని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఎల్ఆర్ఎస్ ని ఉచితంగా చేయాలని డిమాండ్ చేశారు. ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేసే వరకు ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని బీఆర్ఎస్ తరపున పోరాడుతాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నందికంటి శ్రీధర్, మేకల రాము యాదవ్, బద్ధం పరశురామిరెడ్డి, జీకే హనుమంతరావు పాల్గొన్నారు.



## కృతజ్ఞత సభకు రావాలని ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేత

### ఆహ్వానించిన ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్

వలిగొండ వార్త మిర్రర్ మార్చి 6మార్చి12 తేదీన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు తెలంగాణఉద్యమకారుల ఫోరం కృతజ్ఞత సభకు రావాలని భువనగిరిశాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని భువనగిరిలోని క్యాంప్ ఆఫీసులోఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ,శ్రీనివాస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ ఆహ్వానించారు. బుధవారం రోజున ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో అనిల్ కుమార్ రెడ్డిని కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ బల్వంత్ రెడ్డి ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్ రెడ్డి శ్రీనివాస్ నాగార్జున నియోజకవర్గ అధ్యక్షులు జోగు అంజయ్య,వలిగొండ టి యు ఎఫ్.మహిళా అధ్యక్షురాలు గంధ మల్ల మల్లమ్మ,టి యు ఎఫ్ వలిగొండ మండల ప్రధాన కార్యదర్శి బోడిగే సుదర్శన్ మంటి లింగయ్య మంట శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## 80 కెజిల గంజాయి పట్టివేత

విశాఖ ఆనందపురం (మ) బోయిపాలెం చెక్ పోస్టు వద్ద రూ. లక్షా అరవై వేల విలువైన 80 కెజిల గంజాయి పట్టివేత. రెండు కార్లు, 6 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని, నలుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు.



## బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం

### ముఖ్య అతిధిగా హాజరైన

### ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి మార్చి 6సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిధిగా కరీంనగర్ మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ నా యొక్కఆ గెలుపు కోసం పని చేసిన ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు,నాకు ఓటు వేసి గెలిపించిన ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో మానకొండూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి నిరంతరం కృషి చేస్తానని,నా యొక్క గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్క కార్యకర్తని నా గుండెల్లో పెట్టి చూసుకుంటానని నియోజకవర్గ ప్రజలు ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకొని వస్తే సత్వర న్యాయం చేస్తామని తెలిపారు.మన ప్రియతమ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో మనం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నామని,ఈ గ్యారంటీలను పేద ప్రజలకు అందించే విధంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలి అని తెలిపారు.ఈ నెల 11న ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఐదు లక్షలు అందించే కార్యక్రమాన్ని కూడా ప్రారంబించుకోబోతున్నామని అన్నారు.మీరు ఏ విధంగా అయితే నన్ను గెలిపించి శాసనసభకు పంపించారో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం మనందరం కష్టపడి పనిచేయాలని,కేంద్రంలో పదేళ్ళు అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ వ్యవస్థలను,సంస్థలను నాశనం చేస్తూ ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలను కూలగోడుతూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందని,ఇక్కడ గెలిచిన పార్లమెంట్ సభ్యుడు కూడా ఏరోజు అభివృద్ధి మీద దృష్టి పెట్టలేదు కేవలం ఎన్నికల ముందు వచ్చి యాత్రలు చేస్తున్నాడని, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తీసుకవచ్చిన ఎన్ఆర్ఇజిఎస్ ద్వారా వచ్చిన నిధులు తప్ప ఇప్పుడు ఉన్న పార్లమెంట్ సభ్యులు తీసుకవచ్చిన నిధులు ఏమిలేదు అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి,ఏ ఎం సి చైర్మన్ పులి కృష్ణ,యూత్ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహంకాళి ప్రవీణ్,బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.



## వేసవిలో తాగునీటి సమస్యలు లేకుండా చూడాలి

### ఎంపీడీవో ఇమామ్

నడిగూడెం,మార్చి,6(వార్త మిర్రర్) వేసవిలో తాగునీటి సమస్యలు లేకుండా చూడాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సయ్యద్ ఇమామ్ అధికారులను కోరారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో నీటి ఎద్దడి పై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ..మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చూడాలని అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.రాష్ట్రంలో ఇటీవల ఎండలు బాగా పెరగడంతో ప్రధాన జలాశయాల్లో కనీసం నీటి లభ్యత లేకపోవడం,భూగర్భ జలాలు అడుగంటడంతో గ్రామాల్లో తాగునీటి సమస్యలు ఎదురవుతున్నాయని మిషన్ భగీరథ ద్వారా గ్రామాలకు నీటి సరఫరా చేయాలని,అవసరం ఉన్న చోట రూరల్ వాటర్ స్కీం కింద రైతుల వద్ద నుంచి బోర్లను అద్దెకి తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ హేమమాలిని, ఆర్ డబ్ల్యూ యస్ ఏ.ఈ, మిషన్ భగీరథ వాటర్ గ్రిడ్ ఏఈ, స్పెషల్ ఆఫీసర్లు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## శ్రీ అసంగానంద ఆశ్రమంలో

## ఘనంగా జరగనున్న శివరాత్రి ఉత్సవాలు

విశాఖపట్నం తూర్పు, మార్చ్ 6.

ఈ నెల 8వ తేదీ శుక్రవారం పెదవాల్తేరు శ్రీ అసంగా నందాశ్రమంలోని శ్రీ మృత్యుంజయేశ్వరాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని ఆశ్రమ ఉపాధ్యక్షుడు మద్ది శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆలయ ప్రాంగణంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీ మృత్యుంజయేశ్వర ఆలయంలో శివరాత్రిరోజు సాయంత్రం నుంచి గంగా, గోదావరి, కృష్ణా, వంశధార, నాగావళి అయిదు పుణ్య నదుల నుంచి తెచ్చిన పవిత్ర నదీ జలాలతో స్వామికి అభిషేకం నిర్వహిస్తా మన్నారు. ఆ రోజున స్వామి వారికి వేకువ జామున ఐదు గంటల నుండి పంచామృతాభిషేకం సాయంత్రం నాలుగు గంటలకు పురవీధుల్లో ఉత్సవ విగ్రహ ఊరేగింపు సాయంత్రం 6 గంటలకు భక్తులతో పంచ నది జలాలతో అభిషేకం రాత్రి 12 గంటలకు భక్తులు తో క్షీరాభిషేకం అనంతరం సహస్రనా మార్చన రాత్రి ఒంటిగంటకు రుద్రాభిషేకం చేస్తామన్నారు. భక్తులందరూ ఈ పూజల్లో పాల్గొవాలని కోరారు. ఈ ఆలయంలో ప్రతి నెల 20వ తేదీన అన్నదానం జరుపుతున్నా మన్నారు. లింగోద్భవ సమయంలో అభిషేకం నిర్వహిస్తామన్నారు. మార్చి 30, 31 తేదీలలో 49 వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతాయన్నారు. వీటిలో శ్రీకాళహస్తి, రాయపూర్ స్వాములు పాల్గొంటారన్నారు. ఆ రెండు రోజులు ఆశ్రమానికి వచ్చే భక్తులకు మూడు పూటలా ఆహారం ఉచితంగా అందిస్తామన్నారు. తమ ఆశ్రమంలోను, దేవాలయంలోను ఎటువంటి రుసుములు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. భక్తులు తామే స్వయంగా తమ స్వ హస్తాలతో అభిసేఖాధి అర్చనలు చేసుకోవచ్చన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో ఆశ్రమ ఉపాధ్యక్షుడు విశ్వేశ్వరరావు, కార్యదర్శి మరడ అప్పారావురెడ్డి, ట్రస్టీలు కే.నారాయణమ్మ, జీ.చిన్నా తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్షమే ప్రజల పాలిట శాపం

కాప్రా,వార్త మిర్రర్,మార్చ్06:ఎల్.ఆర్.ఎస్ కు బిఆర్ఎస్ విఆర్ఎస్ ఇచ్చి నేడు నాటకాలు చేయడం హాస్యాస్పదంగా ఉందని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతినిధులు మండిపడ్డారు .గ్రేటర్ హైదరాబాద్ కార్యాలయం వద్ద బిఆర్ఎస్ చేసిన మహా ధర్నా చేసిన కార్యక్రమాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ నాయకులు పసుపు నీళ్లతో శుద్ధి చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మేలు చేసే విధంగా 2007లో తీసుకువచ్చిన జి.ఓ వల్ల గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 50 వేల అప్లికేషన్లు ఉన్నాయని,2015లో నూతన తెలంగాణ టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడినప్పుడు లక్ష యాభై వేల అప్లికేషన్లు ఉన్నాయని,2020 లో వచ్చిన 25లక్షల అప్లికేషన్లను పరిష్కరించకుండా పెండింగులో పెట్టి ఈరోజు ప్రజలను తప్పుదోవ పాటించేవిధంగా ధర్నాలు చేయడం దయ్యాలు నీతులు వల్లించినట్టు ఉందని అన్నారు.గ్రేటర్ హైదరాబాద్ లో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులను ప్రజలకు తెలియచేసే విధంగా వాటిని పరిష్కారం,ప్రక్షాళన దిశగా మా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మున్సిపల్ శాఖమంత్రి దుద్దిల శ్రీధర్ బాబు నేతృత్వంలో ప్రజలకు మేలు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఖైరతాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీమతి విజయ రెడ్డి,మాజీ డిప్యూటీ మేయర్ బోరబండ కార్పొరేటర్ బాబా ఫాసి ఉద్దీన్,కాంగ్రెస్ పార్టీ జి.హెచ్.ఎమ్.సి లీడర్ రాజశేఖర్ రెడ్డి,రెహ్మత్ నగర్ కార్పొరేటర్ సిఎన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు

సంస్థాన్ నారాయణపూర్, మార్చ్ 6( వార్త మిర్రర్ ):

జిల్లా మహిళా శిశు సంక్షేమ వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాలలో భాగంగా నారాయణపుర్ మండలం పరిధిలో లింగ సమానత్వం మహిళల హక్కులు గురించి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ గుత్తా ఉమాదేవి ,ఎం పి టి సి బచ్చన గౌని గాలయ్య, హెల్త్ సూపర్వైజర్ పుష్ప మండల సూపర్వైజర్స్ శ్రీదేవి,నిర్మల, జిల్లా మహిళ సాధికారత జెండర్ స్పెషలిస్ట్ భార్గవి అంగన్వాడి టీచర్స్ ,మహిళలు పాల్గొనడం జరిగింది. ఎంపీపీ ని హెల్త్ సూపర్వైజర్ ని నారాయణపుర్ అంగన్వాడి టీచర్లు శాలువాలతో సన్మానించారు.

## బీఎస్పీ పార్టీ, ఆర్ఎస్పి ని వ్యతిరేకించే హక్కు లేదు

### బీఎస్పీ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు సామ్రాట్ కిరణ్



సంస్థాన్ నారాయణపుర్, సెప్టెంబర్ 6( వార్త మిర్రర్ )బహుజన్ సమాజ్ పార్టీ, భారత రాష్ట్ర సమితి పార్టీలు పార్లమెంట్ ఎన్నికల్లో గెలవడానికి రెండు పార్టీలు పొత్తు పెట్టుకోవడాన్ని స్వాగతిస్తున్నాం అని బహుజన్ సమాజ్ పార్టీ మునుగోని నియోజకవర్గ అధ్యక్షులు సామ్రాట్ కిరణ్ అన్నారు.ఈ సందర్భంగా సామ్రాట్ కిరణ్ మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికలలో బహుజన్ సమాజ్ పార్టీ మరియు భారత రాష్ట్ర సమితి పార్టీలు కలిసి తెలంగాణలో 17 స్థానాల్లో పోటీ చేయడం జరుగుతున్నది.సెక్యులర్ దేశంగా అభివృద్ధి చెందాలంటే ప్రాంతీయ పార్టీలతో పొత్తు పెట్టుకుని గెలవడంలో తప్పేముందని ఆయన అన్నారు.సోషల్ మీడియా వేదికగా కొంతమంది వ్యక్తులు ఆర్ఎస్పీ మిద, బీఎస్పీ పార్టీ మీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బహుజన సమస్యల కోసం తన అత్యున్నత పదవి వదిలి బహుజనుల రాజ్యం కోసం బహుజన్ సమాజ్ పార్టీలో చేరడం జరిగింది. మాట తప్పకుండా మడమ తిప్పకుండా ఇచ్చిన మాట కోసం కచ్చితంగా బహుజన్ సమాజ్ పార్టీ అధికారంలోకి తీసుకురావడం కోసం అనేక ప్రయత్నాలు చేయడం జరుగుతున్నది. కానీ ప్రస్తుతం కొంతమంది నాయకులు జ్ఞానం లేనటువంటి మాటలు మాట్లాడతావున్నారు. ఆర్ఎస్పి లొంగడం అని అమ్ముడుపోవడం అని విష ప్రచారం చేస్తా ఉన్నారు. ఇది వారికి తగదు రానున్న పార్లమెంట్ ఎన్నికలలో తగిన బుద్ధి చెబుతామని బహుజన్ సమాజ్ పార్టీ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు సామ్రాట్ కిరణ్ ఓ ప్రకటన ద్వారా హెచ్చరించారు.ఏది ఏమైనా బహుజనుల అభివృద్ధి కొరకే ఆర్ ఎస్ పి పనిచేయడం జరుగుతుందని తెలియజేశారు. బహుజనులు ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు.



## జాతీయ వయోశ్రీ యోజన పధకం

వయో వృద్దులకు ప్రధాని మోడీ ఆసరా రాజ్య సభ సభ్యులు శ్రీ జీవీల్ నరసింహరావు వయోశ్రీ లకు బాసట . మంగళపాలెం శ్రీ గురు దేవా చారిటబుల్ ట్రస్ట్ ఆవరణం లో వయోశ్రీ ఉపకారణం ల గుర్తింపు శిబిరం కు ముఖ్య అతిధి గా విచ్చేసిన గౌరంగా దర్శనదాస్ డీన్, భక్తి వేదాంత విద్యాపీట్, ముంబై విచ్చేసారు. వారు ప్రసంగిస్తు ప్రధాని మోడీ దివ్యంగులు, వయోశ్రీ ల సంక్షేమం కోసం అనేక పథకాలు ను రూపొందించారు అని వీరికి విద్యా ఉపాధి అవకాశాలు లో రిజర్వేషన్ పెంచారు అని కొనియాడారు. మానవ సేవే మాధవ సేవే అని ఆత్మ సాక్షాత్కారం పొందిన వారు ధన్య జీవులు అని అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ వయో వృద్ధులు దివ్యంగులు సంక్షేమ శాఖ అధికారి గేదల జగదీశ్ బాబుగారు , కొత్తవలస %వీణా%, మరియు రాపర్తి జగదీశ్ కుమార్ గారు గురుదేవా చారిటబుల్ ట్రస్ట్ అధినేత, ఇస్కాన్ ప్రతినిధి సుబ్బారావు గారు ప్రసంగించారు.ఈ కార్యక్రమం లో అలింకో ప్రతినిధి లు సోమనాథ్, అంకిత్, సోనాలి, గౌరీరెడ్డి,సీతం సుభాకర్,సుజాత,సుకన్య, కోటేశ్వరరావు అధిక సంఖ్య లో పాల్గన్న వయోశ్రీ లకు సేవలు అందించారు అని కార్యక్రమం కోఆర్డినేటర్ రూపాకుల రవి కుమార్ తెలియచేసారు.



## కీసర గుట్టలో ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం సేవలు భేష్:మాజీమంత్రి

కాప్రా,వార్త మిర్రర్,మార్చ్06:కీసరగుట్ట లోని ఆర్యవైశ్య నిత్యాన్న సత్రం భక్తులకు, యాత్రికులకు అందిస్తున్న సేవలు అభినందనీయమని మాజీమంత్రి,మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.అనంతరం అక్కడే భోజనం చేసి నిర్వాహకులను అభినందించారు.దశాబ్దాలుగా క్రమం తప్పకుండా మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవాలయానికి వచ్చే భక్తులు, యాత్రికులు,విధులు నిర్వహించే అధికారులకు, సిబ్బందికి భోజన వసతి ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు.గత ఆరు సంవత్సరాలుగా తాను కీసరగుట్టలో ఆర్యవైశ్య నిత్య అన్నదాన సత్రం సేవా కార్యక్రమాలను చూస్తున్నానని, మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వారం రోజులపాటు కుల మతాలకు అతీతంగా భోజన సదుపాయం ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు.ఆర్యవైశ్య నిత్యాన్నదానం అధ్యక్షుడు బెలిదే రమేష్ గుప్తా మాట్లాడుతూ 20 సంవత్సరాల క్రితం ఏర్పాటైన ఆర్యవైశ్య నిత్య అన్న దాన సత్రం గౌరవాధ్యక్షులు చింత బాలయ్య గుప్త పర్యవేక్షణలో అప్పటి సత్రం అధ్యక్ష కార్యదర్శులు రాయిల కృష్ణమూర్తి గుప్తా,బెలిదే కృష్ణమూర్తి గుప్తా ఆధ్వర్యంలో మహాశివరాత్రి సందర్భంగా లక్షలాదిమంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్న నిర్వహిస్తున్నామని తెలిపారు. దాతల సహాయ సహకారాలతో సేవా కార్యక్రమాలను కొనసాగించగలుగుతున్నామని ఆయన అన్నారు.కార్తీకం ,శ్రావణమాసంలోనూ వేలాది సంఖ్యలో భక్తులు,యాత్రికులు వస్తుంటారని ఆయన తెలిపారు.



## ప్రైవేటు ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలి


### అవాజ్ జిల్లా అధ్యక్షులు ఎండి అంజాద్

మిర్యాలగూడ, మార్చ్:-6 (వార్త మిర్రర్) వైద్యం పేరిట ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న మిర్యాలగూడ ప్రైవేటు ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎండి అంజాద్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మిర్యాలగూడలోని చిన్నపిల్లల ప్రైవేట్ ఆస్పత్రులు వైద్యులు వైద్యం పేరిట పిల్లల ప్రాణాలతో చెలగాటమారుతున్నారని ఆరోపించారు. వైద్యం అందిస్తున్నామని నటిస్తూ వైద్యం అందించకుండా మూడు రోజులపాటు తన తమ్ముడి కుమారుడిని ఆసుపత్రిలో ఉంచుకొని నిర్లక్ష్యం వహించార ని ఆరోపించారు. చివరికి గుండె సమస్య ఉందని వెంటనే హైదరాబాద్కు తీసుకెళ్లాలని తల్లిదండ్రులకు భయభ్రాంతులకు గురి చేశారని చెప్పారు. ఎలాంటి జబ్బు లేకుండా ఆస్పత్రిలో ఉంచుకొని వేలాది రూపాయలు వసూలు చేశారని చివరికి హైదరాబాద్ కు పంపించి చేతులు దులుపుకున్నారని ధ్వజమెత్తారు.మిర్యాలగూడలో ప్రైవేట్ ఆస్పత్రిలో మాఫియా నడుస్తుందని కనీసం ప్రాథమిక చికిత్స కూడా అందించడం లేదని వైద్యం పేరిట ప్రజల రక్తం తాగుతున్నారని విమర్శించారు.వైద్యం పేరిట డబ్బులు వసూలు చేస్తున్న ప్రైవేట్ ఆస్పత్రులపై వైద్యాధికారులు చర్యలు తీసుకొని పేద ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు. అవాజ్ జిల్లా నాయకులు అఫాన్ అలీ, ఖాజా మొయినోద్దీన్ తదితరులు ఉన్నారు.



## తెలంగాణ జన సమితి పార్టీలో లో చేరిన బిఎస్పి నాయకులు

మిర్యాలగూడ, మార్చ్:-6 (వార్త మిర్రర్) తెలంగాణ జన సమితి పార్టీ విధానాలు నచ్చి, పార్టీలో పనిచేయుటకు ముందుకు వచ్చిన నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గ బీఎస్పీ నాయకులు జి నాగేశ్వరరావు, మునుగోడు నియోజకవర్గ నాయకులు మల్గా యాదయ్య, నారీ బలరాజు లు బుధవారం హైదరాబాద్ నాంపల్లి లోని టీజేఎస్ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ప్రొఫెసర్ కోదండరాం కండువలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ నల్గొండ జిల్లా పార్టీ బలోపేతం చేయుటకు కృషి చేయాలని కోరినారు. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వంలో తెలంగాణ జన సమితి తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేర్చుటకు అవినీతి లేని ఆత్మ గౌరవ సమాజం కోసం పనిచేస్తున్న తెలంగాణ జన సమితిలో ఉద్యమకారులు మేధావులు నిరుద్యోగ యువతీ యువకులు తెలంగాణ జన సమితిని మరింత బలోపేతం చేయుటకు పార్టీలో చేరాలని కోరారు. భవిష్యత్తులో మండల గ్రామస్థాయిలో నిర్మాణము చేయుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.



## బాధిత కుటుంబానికి ఎల్ ఓ సీ చెక్కును అందించిన కుంభం

వలిగొండ వార్త మిర్రర్ మార్చి 6యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని రెడ్ల రేపాక గ్రామానికి చెందిన జువ్వగాని రాములు గౌడ్ కి యాక్సిడెంట్ జరిగి కాలు విరగడం జరిగినది.బాధితుడు నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స కొరకు వారికి ఎల్ ఓ సి చెక్కు 1,50.000/ లక్షా యాభై వేల రూపాయలు భువనగిరి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో బుధవారం రోజున ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఆ కుటుంబానికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు వలిగొండ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బత్తిని లింగయ్య గౌడ్ రెడ్లరేపాక మాజీ సర్పంచ్ మాద లావణ్య శంకర్ గౌడ్,జువ్వ గాని సుమన్ గౌడ్, ధనుంజయ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

చిట్యాల వార్తా మిర్రర్: చిట్యాల మండలం వేలిమినేడు గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులు వాహనాలను తనిఖీ చేస్తుండగా మహేంద్ర ఆటో లో 10 బస్తాల ఐదు క్వింటాల పిడిఎఫ్ బియ్యం వాహనంలో దొరికాయి వివరాల్లోకి వెళితే పేద ప్రజలకు అందాల్సిన రేషన్ బియ్యం అక్రమంగా రవాణా అగడం లేదు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆహార భద్రత ను కనిపిస్తూ పేద ప్రజల కడుపు నింపాల్సిన పిడిఎఫ్ బియ్యం కొందరు అవహేళన చేస్తున్నారు అధికారులు ఎన్ని చర్యలు తీసుకున్నప్పటికీ రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతూ ఉన్నాయి అటువంటి రేషన్ బియ్యం సంఘటన చిట్యాల మండలం వేలిమినేడు గ్రామంలో సివిల్ సప్లై అధికారులు వాహనాలు తనిఖీ చేస్తుండగా పిడిఎఫ్ దొరకడం పలు అనుమానాలకు దారి తీస్తుంది రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనము మహేంద్ర ఆటో బానోత్ శంకర్ అనే వ్యక్తి వేలిమినేడు గ్రామంలో ఉన్న పిడిఎఫ్ బియ్యం కొనుగోలు చేసి తరలిస్తుండగా అదుపులోకి తీసుకోవడం జరిగింది విచారణ చేయగా ఈ బియ్యం పలుకుల కోళ్ల ఫారాలకు సప్లై చేస్తున్నట్టు గా తెలియజేశారు బియ్యం తరలిస్తున్న వ్యక్తి పై(1955) నిత్యవసర అక్రమ రవాణా చట్టం, క్రిమినల్ కేసును నమోదు చేసినట్టు రెవెన్యూ అధికారులు తెలిపారు పిడిఎఫ్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేసిన, నిల్వ ఉంచిన కఠిన చర్యలు తీసుకుంటామని సివిల్ సప్లై అధికారి లింగస్వామి హెచ్చరించారు



## మల్కాజ్ గిరి లో రాజస్థానీ మిత్ర మండలి మద్దతు ఈటెల రాజేందర్ కే

కాప్రా,వార్త మిర్రర్,మార్చ్06: మల్కాజ్గిరి పార్లమెంటు ఎన్నికల్లో రాజస్థానీ మిత్రమండలి మద్దతు బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ ఉంటుందని సంఘం అధ్యక్షుడు సోహన్ సింగ్ తెలిపారు.భారతీయ జనతా పార్టీ మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపు ను కాంక్షిస్తూ బుధవారం రాజస్థానీ మిత్రమండలి అధ్యక్షుడు సోహన్ సింగ్ ఆధ్వర్యంలో షామీర్పేటలోని ఈటెల రాజేందర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ కు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఈటెల రాజేందర్ గెలుపు ఆయనను బిజెపి మల్కాజ్గిరి లోక్ సభ అభ్యర్థిగా ప్రకటనతోనే ఖాయమైంది,ఎన్నికల ప్రక్రియ లాంచనమే అని అన్నారు.ఈ కార్యక్రమంలో పి. సోలంకి,కైలాష్,సురేష్,మోటారామ్,నేమారామ్ తదితరులు పాల్గొన్నారు




## మహిళా దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు

చిట్యాల వార్తా మిర్రర్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల సాధికారత బీబీబి పి పై అవగాహన సదస్సు చిట్యాల మండలం వట్టిమర్తి అంగన్వాడ కేంద్ర పరిధిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు అనంతరం సూపర్వైజర్ రోజా మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలంటూ ముఖ్యంగా ఆరోగ్యం ఆహారం విద్య తప్పనిసరిగా అవసరమని ఒక మహిళ చదువుకుంటే తన కుటుంబం తద్వారా ఊరు కూడా బాగుపడుతుందని చెప్పారు ఆడపిల్ల మగపిల్లలతో సమానం గా చదివించాలి బాల్యవివాహాలు చేయకూడదు చేస్తే కలిగే దుష్పరిణామాల గురించి వివరించారు రుణ హత్యలు చేయకూడదు మగ ఆడ సమానమని రోజా సూపర్వైజర్ తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ స్రవంతి ఏఎన్ఎం నాగరాణి అంగడిపేట టీచర్ ఇందిరా, అరుణ ఆశా ,రజిత , మహిళలు కూడా పాల్గొన్నారు



## మత్స్యాద్రి దేవస్థానంనకు బస్సు సౌకర్యం కల్పించిన ఆర్టీసీ

వలిగొండ వార్త మిర్రర్ మార్చి 6యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలిసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ మత్స్యగిరిలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంనకు బస్సు సౌకర్యం లేక దేవస్థానానికి వచ్చే భక్తులు ఇబ్బందులు పడుతున్నారని కార్యనిర్వహణాధికారి సల్వాద్రి మోహన్ బాబు విన్నపము మేరకు యాదగిరిగుట్ట డిపో,ఆర్టీసీవారు బస్సు సౌకర్యం కల్పిస్తూ బుధవారం రోజున నూతనంగా ప్రారంబించారు. ఉదయం గం.8.10 ని. బస్సు పికెట్ /హైదరాబాద్ నుండి ప్రారంభమై తార్నాక, ఉప్పల్,ఘట్కేసర్, బీబీనగర్,భువనగిరి, వలిగొండ మీదుగా గం.11.10. ని.లకు మత్స్యగిరి గుట్టకు చేరుకుంటుంది.తిరిగి 11.40 ని.లకు మత్స్యగిరి గుట్ట నుండి ప్రారంభమై వలిగొండ, భువనగిరి,బీబీనగర్ ఘట్కేసర్ మీదుగా మధ్యాహం గం.2.10 ని.లకు ఉప్పల్ '%శ%' రోడ్ వరకు చేరుకుంటుంది.తిరిగి మధ్యాహ్నం గం. 2.30 ని.లకు ఉప్పల్ '%శ%' రోడ్ నుండి ప్రారంభమై మత్స్యగిరి గుట్టకు సాయంత్రం 5.10 ని.లకు చేరుకుంటుంది.తిరిగి మత్స్యగిరి గుట్ట నుండి 5.30 ని.లకు ప్రారంభమై రాత్రి గం. 7.10 ని.లకు యాదగిరిగుట్టకు చేరుకుంటుందని తెలిపారు.కావున దేవస్థానానికి వచ్చే భక్తులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఆర్టీసీ వారి బస్సుసౌకర్యం ఉపయోగిం చు కోవాలనికార్య నిర్వహణాధికారి సల్వాద్రి మోహన్ బాబు తెలిపారు.ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి మోహన్ బాబు మాట్లాడుతూ దేవస్థానంనకు బస్సు సౌకర్యం కల్పించిన ఆర్ టి సి అధికారులైన ఆర్ ఎం (ఓ)మాధవి ఆర్ఎంఎం(ఎం) శివకుమార్ యాదగిరి గుట్ట డిపో డి ఎం శ్రీనివాస్ గౌడ్,నల్లగొండ డిపో డి ఎం శ్రీదేవిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఇందుకు సహకరించిన అధికారులకు, సిబ్బందికి, గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

# మంత్రులు క్షేత్ర స్థాయి లో పర్యటించి రైతులకు భరోసా ఇవ్వాలి

### ఎండిపోయిన వరి పంటకు నష్టపరిహారం చెల్లించాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి





మిర్యాలగూడ, మార్చ్:-6 (వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలంలోని జప్తి వీరప్ప గూడెం, అన్నారం గ్రామాలలో నీరులేక ఎండిపోయిన పంట పొలాలను సిపిఎం బృందం పరిశీలించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేసారు. సందర్భంగా మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో అనేక గ్రామాలలో సుమారు కొన్ని వందల ఎకరాలు పంట చేతికందే సమయంలో పూర్తిగా ఎండిపోవడం జరిగిందని, ముఖ్యంగా వరి పంటలు రైతులకు కోతకు వచ్చే దశలో నీళ్లు అందక మరికొన్ని వరి పొలాలు పాలు పోసుకొని ఈనే దశలో ఈ రకంగా పంటలు ఎండిపోవడం జరిగిందన్నారు. ఒక ఎకరాకు 25 వేల నుంచి 30 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి రైతులు దిక్కుతోచని పరిస్థితిలో రైతులు అప్పుల బాధలతో అల్లాడుతున్నారన్నారు, కౌలు రైతుల పరిస్థితి ఇంకా గోరంగా ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా నియోజకవర్గం లో అన్ని గ్రామ పంచాయతీలలో తాగునీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతూ రెండు నుంచి మూడు కిలోమీటర్ల దూరం నుండి తాగునీరు ట్యాంకర్ల ద్వారా తీసుకొచ్చి కాలం గడుపుతున్నారు. ప్రభుత్వ యంత్రాంగము, మంత్రులు,ప్రభుత్వ అధికారులు తక్షణమే ప్రత్యేక సమావేశం నిర్వహించి ముఖ్యంగా వ్యవసాయ మరియు రెవెన్యూ అధికారులు కలిసి ఎండిపోయిన పంటలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక పంపించాలని అన్నారు. తాగునీరు సమస్య కోసం మండల స్థాయి అధికారులు స్పెషల్ అధికారులు గ్రామా కార్యదర్శులతో సమావేశం నిర్వహించి టాంకర్ల ద్వారా తక్షణమే తాగునీటి సమస్యను పరిష్కరించి అదే రకంగా మిషన్ భగీరథ నీరు అన్ని గ్రామాలలో పూర్తిస్థాయిలో రెండు పూటలా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు,రైతు సంఘం నాయకులు ఉన్నం వెంకటేశ్వర్లు, శ్రీను, నాగయ్య, నాగరాజు, రవి రైతులు పాల్గొన్నారు.

## నేడు అభివృద్ధి పనులకి శంకుస్థాపన చేయనున్నా ఎమ్మెల్యే -మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి



చిట్యాల వార్తా మిర్రర్: చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు లో పలు అభివృద్ధి పనులకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గురువారం శంకుస్థాపన చేయడం జరుగుతుందని మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 4వ వార్డు లోని సిరి వెంచర్ , ఎన్.హెచ్ -65 పెట్రోల్ బంక్ నుండి బ్రిడ్జి వరకు 15 వ ఆర్థిక సంఘం నిధులు రూ.25లక్షలతో స్ట్రోమ్ వాటర్ డ్రైన్ (ఓపెన్ డ్రైన్) నిర్మాణం పనులకు ఎమ్మెల్యే శంఖుస్థాపన చేస్తారని తెలిపారు.




## ప్రతి రైతు సహజసిద్ధ పద్ధతిలో వ్యవసాయం చేపట్టాలి సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మొలుగూరి గోపి

నడిగూడెం, మార్చి06,(వార్త మిర్రర్)మండల పరిధిలోని రత్నవరం,తెల్లబెల్లి గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయంపై సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా ఆ సంస్థ వ్యవస్థాపకులు మోలుగురి గోపి మాట్లాడుతూ ప్రతి కుటుంబం తమ ఆరోగ్యం అవసరాలకోసం ఒక అర ఎకరంలో ప్రకృతి వ్యవసాయం చేపట్టాలన్నారు.ఎలాంటి రసాయన ఎరువులు,పురుగు మందులు ఉపయోగించకుండా సహజ సిద్ధ పద్దతుల తో తెగుళ్లను, పురుగులను నివారిచ్చుకోవచ్చని ఆయన తెలిపారు.అలాగే నేల ఆరోగ్యాంగా ఉంటే పంట ఆరోగ్యంగా ఉంటుందన్నారు.నేల సారం పెరగలంటే పచ్చిరొట్ట సాగు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ విజయవర్ధన్ రెడ్డి,రాంరెడ్డి,కన్నెబోయిన రామారావు,శ్రీనివాస్,కొల్లు భుజంగారావు,చుక్క బాబురావు, కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.



## జాతీయస్థాయి నూతన చట్టాల అవగాహన సదస్సుకు హాజరైన

### ప్రముఖ హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి కురుమ

సంస్థాన్ నారాయణపూర్, మార్చ్ 6 ( వార్త మిర్రర్ ): హైదరాబాదులోని ప్రసిద్ధమైన తాజ్ దక్కన్ హోటల్లో తెలంగాణలోని అతి కొద్దిమంది ఆహ్వానితులుగా ఉన్న భారతీయ నూతన చట్టాలపై జరిగిన జాతీయ స్థాయి అవగాహన సదస్సుకు భారతీయ న్యాయ సంహిత 2023వ చట్టం అవగాహన కార్యక్రమానికి స్థానిక నారాయణపూర్ మండలమైన మల్లారెడ్డి గూడెం వాస్తవ్యులు ప్రముఖ హైకోర్టు న్యాయవాది, తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, లాయర్స్ ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని అతి కొద్ది మంది న్యాయవాదులకు ఈ యొక్క అవగాహన సదస్సుకు హాజరయ్యే అవకాశం రావడం అందులో నేనుండడం నా మునుగోడు ప్రజలకు న్యాయ వ్యవస్తాని దగ్గర చేయుట విధంగా పనిచేయడానికి సదస్సు ఉపయోగపడడం అనేకమంది ప్రముఖ న్యాయవాదులతో జడ్జిలతో ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్యంగా మాజీ సుప్రీంకోర్టు న్యాయవాదులు,రాష్ట్రం యొక్క క్రైమ్ రిపోర్ట్ ల గురించి వివరించేటువంటి డీజిలపి స్థాయి వ్యక్తులు పాల్గొనడం వాళ్లు ఇచ్చినటువంటి న్యాయవ్యవస్థలోని సమాచారాన్ని, నూతన చట్టాలపై ముఖ్యంగా దేశవ్యాప్తంగా ఉన్న క్రిమినల్స్ మరియు క్రిమినల్ కేసుల వివరణ గురించి పూర్తి సమాచారాన్ని భారతీయ న్యాయ సంహిత 2023వ చట్టంపై పూర్తి అవగాహన తెలియజేయడం ఈ చట్టాలపై అవగాహన తెలుసుకున్న రాష్ట్రంలోని అతి కొద్ది మంది న్యాయవాదుల్లో నేను ఉండడం చాలా సంతోషకరమని ప్రముఖ హైకోర్టు న్యాయవాది ప్రముఖ హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి కుర్మ తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ బార్ కౌన్సిల్ చైర్మన్ ఏ నరసింహారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ సెంట్రల్ గవర్నమెంట్ ఆఫ్ స్టాండింగ్ కౌన్సిల్ ఇన్ సుప్రీంకోర్టు న్యాయవాది రామచంద్ర రావు, ప్రస్తుత న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి దేవేందర్, మాజీ ప్రధాన కార్యదర్శి జనార్ధన్, న్యాయవాదులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఆలేరు లో తహసీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నాలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే

ఆలేరు వార్త మిర్రర్ మార్చి 06: ఆలేరు లోని తహసీల్దార్ కార్యాలయం వద్ద బి. ఆర్. ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.ఆర్ పిలుపు మేరకు ఎల్.ఆర్.ఎస్ పై మాట తప్పి, ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా చేపట్టిన ధర్నాలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డితో కలిసి పాల్గొని, యమ్.ఆర్.ఓ మెమోరాండం సమర్పించే కార్యక్రమంలో హజరైన బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, జడ్పిటిసిలు పల్లా వెంకట్ రెడ్డి, తోట కూర అనురాధబీరయ్య, చామకూర గోపాల్ గౌడ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గడ్డమీద పాండరి, రాజపేట యమ్.పి.పి గోపగాని బాలమణి యాదగిరి, ఆలేరు మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ గడ్డమీద రవీందర్ గౌడ్ ,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గ్యాదపాక నాగరాజు, సింగిల్ విండో చైర్మన్ లు మొగలగాని మల్లేషం గౌడ్, సింగిరెడ్డి నర్సింహ్మారెడ్డి, ఇమ్మిడి రాంరెడ్డి గారు, అలేరు పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ , వివిధ మండలాల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, బొట్ల యాదగిరి, గంగుల శ్రీనివాస్, బీసు చందర్ గౌడ్, పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, పోలగాని వెంకటేష్ గౌడ్, యమ్.డి ఖలీల్, కౌన్సిలర్ లు , సింగిల్ విండో చైర్మన్ లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు , మదర్ డైరీ డైరెక్టరులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, యువజన మరియు విద్యార్థి విభాగం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చదివిస్తున్న జాతీయవాద ఆదర్శ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం భగవద్గీత ప్రదానం

### ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుంది... డి.ఈ.వో. డాక్టర్ జగన్ మోహన్ రెడ్డి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 6

రాయికల్ మండలంలోని యం.పి.పి.ఎస్ చెర్లకొండాపూర్ లో పని చేస్తున్న యస్.జి.టి ఉపాధ్యాయుడు దొంగ జితేందర్ రెడ్డి తను పని చేస్తున్న పాఠశాలలోనే తన ఇద్దరు కుమారులైన శ్రావణ్ దీప్ రెడ్డి, కరణ్ దీప్ రెడ్డి పిల్లలను గత ఐదు సంవత్సరం లు గా చదివిస్తూ అందరికి ఆదర్శంగా నిలుస్తుండడంతో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు జగిత్యాల జిల్లా శాఖ పక్షాన జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా శాలువాతో సత్కరించి భగవద్గీత ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డి.ఈ.వో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని, ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతానికి, పరిరక్షణకు అందరు సమిష్టి కృషి చేయాలని ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులందరు జితేందర్ రెడ్డిని ఆదర్శంగా తీసుకుని తమ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించడం ద్వారా ప్రజలకు ప్రభుత్వ విద్యపై విశ్వసనీయత పేరుగుతుందని అన్నారు. ఆర్.యు.పి.పి.టి జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి వేల్పుల స్వామి యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయుల పిల్లలందరినీ తప్పని సరిగా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించేలా ఉత్తర్వులు జారీ చేయాలని లేనిచో ఉద్యోగానికి అనర్హులుగా ప్రకటించడం ద్వారా ప్రభుత్వ విద్య మరింత మెరుగుపడే అవకాశం ఉందని అన్నారు. దనవంతులతో పోల్చుకుంటూ హోదా కోసం ఒకరిని చూసి మరొకరు పోటీతత్వంతో నిరుపేదలైనప్పటికినీ అప్పులు చేసి ప్రైవేటు స్కూల్లలో చదివిస్తూ అప్పులపాలౌతున్నారని, ప్రైవేటు వ్యవస్థలో బట్టి విధానంతో తాత్కాలికంగా ర్యాంకులు సాధిస్తున్నప్పటికినీ విద్యార్థులు సర్వాంగీణ వికాసం సాధించడంలేదని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థి స్వేచ్ఛాయుత వాతావరణంలో విద్యను అభ్యసిస్తూ సర్వాంగీణ వికాసం పొందుతారని, తద్వారా ఆదర్శవంతమైన జీవన విధానం, జాతీయ భావన, సమయస్ఫూర్తి, దేశభక్తి భావన పెరుగుతుందని అన్నారు. జితేందర్ రెడ్డి జాతీయ భావన, తమ పిల్లలను తను చదువు చెప్పుచున్న పాఠశాలలో చదివించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు అన్యారంభట్ల సూర్యనారాయణ, చంద సత్యనారాయణ, లక్కాడి రాజరెడ్డి, పుర్రె శ్రీనివాస్, కొంగరి సాయికృష్ణ, తెడ్డు నరేష్, కోమాకుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




## భారతదేశంలో ఆత్మగౌరవానికి అతివలే ప్రతీక

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 6భారతదేశంలో ఆత్మగౌరవానికి ప్రతీకగా అతివలు నిలుస్తున్నారని తపస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అయిల్నేని నరేందర్ రావు అన్నారు.తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాయికల్ మండల శాఖ ఆధ్వర్యంలో అల్లీపూర్ గ్రామంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ%శీ% సందర్భంగా మండలం లో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న మహిళలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ హైందవ సంస్కృతి మహిళల కు ప్రముఖ స్థానం కల్పించినదని అన్నారు .ఎందరో నారీమణులు చరిత్రలో తమకంటూ ఓ స్థానాన్ని సాధించుకున్నారని తెలిపారు. తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వొడ్నాల రాజశేఖర్ మాట్లాడుతూ భావితరాలకు మన సంస్కృతి సంప్రదాయాలు అందజేయాలని మహిళా ఉపాధ్యాయులకు సూచించారు. స్త్రీలను గౌరవించే కుటుంబం అభివృద్ధి చెందుతుందని అన్నారు. జిల్లా అధ్యక్షులు బోనగిరి దేవయ్య మాట్లాడుతూ మన నదీ నదాలకు స్త్రీ పేర్లు పెట్టారని చెప్పారు. స్త్రీలను గౌరవించడం అనాదిగా వస్తున్న మన ఆచారం అని తెలిపారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చెరుకు మహేశ్వర శర్మ, జిల్లా బాధ్యులు ప్రవీణ్ రావు, మండల శాఖ అధ్యక్షులు కస్తూరి భాగ్యలక్ష్మి, ప్రధాన కార్యదర్శి యస్ గంగాధర్, నాయకులు బి.మల్లేశం, అల్లీపూర్ భూపతిపూర్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కె.శ్రీమతి,రమణీ, మూటపెల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మి దీప వివిధ పాఠశాలల మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఒక్కరోజు అన్నదానం

## దాతలు కొంతం సంతోష్ రెడ్డి- స్వప్న

## సేవాభారత్ సంస్థ సారథ్యంలో సేవా కార్యక్రమాలు

## గ్రామస్తుల సహకారంతో గ్రామం మరింత ముందుకు





వలిగొండ వార్త మిర్రర్ మార్చి 6యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామ ప్రాథమిక పాఠశాలలో గట్టు శంకర్ సారథ్యంలో నడుస్తున్న సేవా భారత్ సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న సేవా కార్యక్రమాలలో భాగంగా పుట్టిన పులిగిల్ల మీద ప్రేమతో, గ్రామానికి సేవ చేయాలనే దృఢ సంకల్పంతో గ్రామ పూర్వ విద్యార్థి కొంతం సంతోష్ రెడ్డి–స్వప్న ల సౌజన్యంతో విద్యార్థులకు ఒకరోజు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు మంచి పౌష్టికాహారాన్ని అందించాలని రుచికరమైన భోజనాన్ని అందించారు.ఈ సందర్భంగా సంతోష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు సేవ చేసే భాగ్యాన్ని అందించిన సేవా భారత్ సంస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా సేవా భారత్ సంస్థ కు సహకరించడానికి ప్రజలకు సేవ చేయడానికి దాతలు ఎవరైనా ముందుకు వచ్చిసహకరించవచ్చునని సేవా భారత్ సంస్థ వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పులిగిల్ల గ్రామ ఎంపీటీసీ బండారు ఎల్లయ్య,ఎడ్ల మల్లారెడ్డి,బొబ్బల కృష్ణారెడ్డి,వేముల అమరేందర్ ,పైళ్ళసుదర్శన్ రెడ్డి పులిగిల్ల గ్రామ ప్రజలు ఉపాధ్యాయబృందం, సేవా భారత్ సంస్థ టీం సభ్యులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యూహం చిత్రం అసిస్టెంట్ డైరెక్టర్ గా అమనగల్ చందు




వార్త మిర్రర్ ఆమనగల్లు ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో విడుదలైన వ్యూహం చిత్రానికి రంగరెడ్డి జిల్లా ఆమనగల్ పట్టణానికి చెందిన చందు అసిస్టెంట్ డైరెక్టర్ గా వ్యవహరించారు త్వరలో విడుదల కానున్న శపథం సినిమాకు అసిస్టెంట్ డైరెక్టర్గా వ్యవహరించడం జరిగింది ఇటీవల ఆయన స్వగ్రామం అయినా ఆమనగల్ పట్టణానికి విచ్చేయడం జరిగింది మిత్రులు శ్రేయోభిలాషులు ఆయనకు అభినందనలు తెలియజేశారు భవిష్యత్తులో మరిన్ని చిత్రాలకు దర్శకత్వం వహించాలని ఉన్నత స్థాయిలకు ఎదగాలని ఆమనగల్ మండల ప్రజలు శ్రేయోభిలాషులు ఆకాంక్షించారు

## ఈఎస్డి కమిషనర్ మీసేవ రవికిరణ్ నీ కలిసిన బెల్లి సత్తయ్య



చిట్యాల వార్తా మిర్రర్:నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఈఎస్డి కమిషనర్ మీసేవ రవికిరణ్ మర్యాదపూర్వకంగా బంజారా హిల్స్ రోడ్ నెంబర్ సెవెన్ ఈ ఎస్ డి కార్యాలయంలో కలవడం జరిగింది. అలాగే తెలంగాణ మీసేవ ఆపరేటర్స్ కమిషన్ గురించి మరియు పౌర సేవల గురించి ఆధార్ సమస్యల గురించి మాట్లాడడం జరిగింది. అందుకు వారు సానుకూలంగా స్పందించినారు. నల్గొండ జిల్లా మీసేవ ఆపరేటర్స్ అసోసియేషన్ కార్యదర్శి బెల్లి సత్తయ్య



## ఓయూ ఆర్ట్స్ కాలేజ్ తెలుగు శాఖ హెడ్ ప్రొ.కమలాకర్ శర్మను సన్మానించిన ఓయూ జేఏసీ,బహుజన విద్యార్థి సంఘాలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 6.... ఓయూ ఆర్ట్స్ కాలేజ్ తెలుగు శాఖ అధ్యక్షులు గా ప్రొ. కమలాకర్ శర్మ పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బుధవారం ఓయూ జేఏసీ, బహుజన విద్యార్తి సంఘాల ఆధ్వర్యంలో ప్రొ.కమలాకర్ శర్మ ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సాలువాతో సత్కరించటం జరిగింది.ఈ సందర్భంగా వేల్పుల సంజయ్, కొత్తపల్లి తిరుపతిలు మాట్లాడుతూ వందేండ్లు పూర్తి చేసుకున్నా తెలుగు శాఖకు ప్రొ.కమలాకర్ శర్మ, అధ్యక్షులు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అంతేకాకుండా కమలాకర్ శర్మ తెలుగు భాషా సాహిత్యాల అభివృద్ధి కొరకు నిరంతరం పాటుపడడమే కాకుండా పరిశోధన లను ప్రోత్సహించడం పరిశోధక విద్యార్థుల సిద్ధాంత గ్రంథాలను పూర్తి చేయడంలో కూడా వారి అమూల్యమైన సలహాలు, సూచనలు సేవలు మరువలేనివున్నారు. ఈ కార్యక్రమంలో డా.హుస్సేన్, డా. తినగిరి శ్రీనివాస్, వెంకటేష్, భాస్కర్, ప్రవీణ్, శ్రీనివాస్, కుమార్, ప్రవీణ్, రంజిత్, గోపాల్, చందు తదితరులు పాల్గొన్నారు.




## రాయికల్ లో బయట పడ్డ త్రయుంబకేశ్వర శివలింగం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 6రాయికల్ పట్టణంలోని క్లబ్ సమీపంలో ఇటిక్యాల బైపాస్ రోడ్డు లో దేదివ్యమనంగా ఇటీవల బయటపడ్డ పురాతన భక్తాంజనేయ స్వామి ఆలయంలో కొలువై యున్న శ్రీ శ్రీ త్రయుంబకేశ్వర శివలింగేశ్వర స్వామి విగ్రహాన్ని చూస్తే మనసు ఆధ్యాత్మిక భక్తి భావనతో ఉప్పొంగుతుంది, కాకతీయ కాలంకు ముందు శాతవాహనుల కాలం నాటి ఆలయం పూర్తిగా శిథిలం అయ్యి, భూమిలో కురుకుపొయింది, గతంలో ఈ స్థలంలో శ్రీ పద్మ దేవి పురం అనే గ్రామం ఉందని కాకతీయ కాలంలో రవికంటి లో ఉన్న ఐదు గ్రామలలో ఇది ఒకటని అంటున్నారు. ఇటీవల అపరిచిత వ్యక్తులు ఆలయంలో తవ్విన తవ్వకాలలో పూర్తిగా శిథిలమైన ఆలయం బయటపడింది, ఆనాటి నుండి నేటి వరకు భక్తులు కాలనీ వాసులు ఆలయ కమిటీ సభ్యులు స్వామివారికి నిత్యం పూజలు చేస్తున్నారు, అలాంటి పరమ పవిత్రమైన శోభాయమానంగా ఉన్న శ్రీ శ్రీ శ్రీ త్రయుంబకేశ్వర శివలింగాన్ని దర్శించుకుని భక్తజనులందరూ మహాశివరాత్రి పర్వదినాన ప్రత్యేక పూజలు చేస్తే కోరిన కోర్కెలు నెరవేరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. దర్శించుకుని మహాశివుని కృపకు పాత్రులు కావలసిందిగా కాగలరు.

## పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ దే విజయం



ఆలేరు వార్త మిర్రర్ మార్చి 06:రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను గెలిపించుకోవడం ఖాయమని ఆలేరు పట్టణ కాంగ్రెస్ మైనారిటీ సెల్లో అధ్యక్షులు ఎండి బాబా బుధవారం చెప్పారు. 10 సంవత్సరాలు అధికారంలో కొనసాగి ప్రజలకు ఏమి చేయకుండా గడిపి తమ సంపదను పెంచుకున్న చరిత్రను టిఆర్ఎస్ నాయకులు కలిగి ఉండటం వల్లనే ప్రజల చేతిలో ఎన్నికల్లో ఘోరమైన ఓటమిని చవి చూశారని తెలిపారు. బిఆర్ఎస్ ఇప్పటికైనా రాజకీయ ఆరోపణలు మానుకొని ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలకు తమ వంతు సహకారాన్ని అందించాల్సిన కనీస బాధ్యతను గుర్తించాలని చెప్పారు. ప్రజలకు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నిలుపుకుంటా ఎప్పటికప్పుడు కృషి చేస్తున్నా కాంగ్రెస్ పార్టీ వైపే పార్లమెంటు ఎన్నికల్లో ప్రజల తీర్పు ఉంటుందని తెలిపారు. బి ఆర్ ఎస్, బిజెపిలను నమ్మే పరిస్థితులలో తెలంగాణ ప్రజలు లేదని ఆయన చెప్పారు.




## ఆకట్టుకున్న రామక్రిష్ణ డిగ్రీ, పిజి కళాశాలల వీడ్కోలు వేడుకలు

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, మార్చి 6.స్థానిక రామక్రిష్ణ డిగ్రీ, పిజి కళాశాల లో మొదటి మరియు రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు మూడవ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు వేడుకలు "అల్విదా 2024" ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి గారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ గా ఉంటూ ఉన్నత విద్యను చదివి సమాజంలో మార్పు తీసుకు రావాలని కోరారు.కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ గారు మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రుల యొక్క ఆశయాలను నెరవేర్చే విధంగా జీవితంలో ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి . ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, సానిటరీ ఇన్ స్పెక్టర్ గజానంద్, కళాశాల కరస్పాండెంట్ యాద రామ కృష్ణ , డైరెక్టర్ హరిప్రియ అంజయ్య గౌడ్, రామకృష్ణ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ సకినాల రాజు ,డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్ కుమార్, అధ్యాపకులు మరియు అధిక సంఖ్యలో విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.





## అంగరంగ వైభవంగా కీసరగుట్ట మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

కాప్రా,వార్త మిర్రర్,మార్చ్06:కీసరగుట్ట లోని శ్రీ స్వయంభూ భవాని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.మాజీమంత్రి,మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి బుధవారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి బ్రహ్మోత్సవాల కార్యక్రమాలకు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని విచ్చేసే లక్షలాది మంది భక్తులకు,యాత్రికులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయలను విడుదల చేసినట్లు తెలిపారు.దేవాలయ ఫౌండర్ ట్రస్టీ,చైర్మన్ తటాకం నాగలింగం శర్మ మాట్లాడుతూ స్వామి వారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా వారం రోజుల పాటు కొనసాగే మహా బ్రహ్మోత్సవాలకు అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు.బుధవారం 11 గంటలకు విగ్నేశ్వర పూజతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయని తెలిపారు. దేవాదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం పూర్తి ఏర్పాట్లు చేశామని ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు ప్రసాదాలు అందుబాటులో ఉంచామని కార్యనిర్వాహణాధికారి ఏ.నరేందర్ తెలిపారు.




## వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, మార్చి 6.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని బుధవారం రోజు కోరుట్ల వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో వాసవి మాత దేవాలయంలో ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. ఉదయము పధి గంటలకు వాసవి మాత పారాయణంతో ప్రారంభించి ఆటలు, పాటలు ఇలా ఎన్నో కార్యక్రమలను చేసారు. క్లబ్ అధ్యక్షురాలు బూస మాధురి మాట్లాడుతూ యత్ర నార్యాస్తూ పూజ్యంతే రమంతే తత్ర దేవత: ఎక్కడ స్త్రీలు పూజించబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని, అలాంటిది స్త్రీలేకపోతే సృష్టిలో జీవం లేదని అన్నారు. బాలికలు మహిళలపై జరుగుతున్న అన్యాయాలా గురించి వివరిస్తూ వాటిని అరికట్టే విధానాలను గురించి వివరించారు. అలాగే గృహహింస నుండి రక్షణ కల్పించడం, వరకట్నం వేధింపులు, లైంగిక హింస, ఆడపిల్లల అత్యాచారాన్ని అరికట్టడం గురించి టోల్ ఫ్రీ నెంబర్స్ 181,1098 అందుబాటులో వున్నాయని అన్నారు. కార్యక్రమ చివరలో బహుమతుల ప్రధానం అనంతర%శీ% మహిళలు కేక్ కటింగ్ చేసారు. ఈ కార్యక్రమములో వెలుగూరి భాగ్యలక్ష్మి, జనగం మధురిమ, జిల్లా విజయలక్ష్మి, మంచాల పద్మ, కొత్త కవిత, గరిపెల్లి మాధవి, శ్రీపతి వాణి, నీలి లక్ష్మి, గంప రమాదేవి, లింగం సుజాత, కముటల అనిత మహిళలు పాల్గొన్నారు.




## ఎస్ డి ఎఫ్ నిధులతో కుల సంఘాల అభివృద్ధి

వార్త మిర్రర్ కోరుట్ల ప్రతినిధి మార్చ్ 06: మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏనుగు రమేష్ రెడ్డి బుధవారం రోజున ఎస్ డి ఎఫ్ నిధుల మంజూరు ప్రొసీడింగ్ కాపీలను అందచేయడం జరిగింది.ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఇంత గొప్ప నాయకుడు మన ఎమ్మెల్యే అవడం మన నియోజకవర్గ ప్రజలకు అదృష్టం అని అన్నాడు.మొదట కాచారం గ్రామంలో మాలసంఘం కి 2లక్షలు, మాదిగ సంఘం కి 2లక్షలు, మున్నూరు కాపు సంఘం కి 2లక్షలు, కల్వకోట గ్రామం లో కుమ్మరి సంఘం కి 3లక్షలు అందచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీపతి దామోదర్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిని గంగారెడ్డి, అధికార ప్రతినిధి చేపూరి నాగరాజు, ఉప అధ్యక్షుడు మార్గం నర్సారెడ్డి,బీసీ సెల్ అధ్యక్షుడు మాధం వినోద్, బండారి రమేష్, దేశెట్టి గంగాధర్, అనుదీప్, ఎడ్ల లక్ష్మి నర్సయ్య, గుగ్గిళ్ల రమేష్, గాండ్ల రెడ్డి, వంగలి గంగాధర్, దేశెట్టి బుమన్న,ముత్యాల రాజు, గంగాధర్, రాజేష్, వినోద్, రాజేశం, గంగాధర్, పోచయ్య, నర్సయ్య, గంగనర్సయ్య, గుగ్గిళ్ల గంగాధర్, తదితరులు పాల్గొన్నారు..



## రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఏనుమల రేవంత్ రెడ్డి ని కలిసిన మోత్కూర్ కాంగ్రెస్ నాయకులు

వార్త మీర్రర్ మోత్కూర్ మార్చి 6 కాంగ్రెస్ పార్టీ మోత్కూర్ నాయకులు స్థానిక తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ముఖ్యమంత్రి ని కోరుతూ తుంగతుర్తి నియోజకవర్గం వెనుకబడిన ప్రాంతమని నియోజకవర్గానికి అధికంగా నిధులు మంజూరు చేయాలని నియోజకవర్గానికి 3500 ఇండ్లు సరిపోవని మరో 1000 ఇండ్లు పెంచాలని కోరడం జరిగింది అనంతరం నూతనంగా ఏర్పడిన మున్సిపల్ చైర్మన్ మరియు కౌన్సిలర్లను ముఖ్యమంత్రి అభినందించారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పైళ్ళ సోమిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, నాయకులు బీసు మల్లికార్జున్, కొప్పుల కరుణాకర్ రెడ్డి, కారుపోతుల శ్రీనివాస్, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, బండారు వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## నిజాం షుగర్స్ తెరిపించేందుకు కృతనిశ్చయంతో ఉన్నాం- మంత్రి శ్రీధర్ బాబు



వార్త మిర్రర్ మల్లాపూర్ మార్చి 06 :జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం ముత్యంపేట నిజాం చక్కెర కర్మాగారాన్ని బుధవారం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నేతృత్వంలోని సబ్ కమిటీ సందర్శించింది. నిజాం చక్కెర ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం క్షేత్రస్థాయిలో పరిస్థితులను అధ్యయనం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంత్రి శ్రీధర్ బాబు అధ్యక్షతన సబ్ కమిటీని నియమించిన విషయం తెలిసిందే. ఈ మేరకు బుధవారం ఛైర్మన్ శ్రీధర్ బాబు నేతృత్వంలో కమిటీ సభ్యులైన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లురి లక్ష్మణ్, జిల్లా కలెక్టర్ యశ్మీన్ భాష కలిసి ముత్యంపేట చక్కెర కర్మాగారంలో రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి పలువురు రైతులతో చెరుకు పంట గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత పది సంవత్సరాలుగా చక్కెర కర్మాగారం మూతపడి ఎంతో మంది రైతులు కష్టాలు అనుభవిస్తున్నారని పంటలు లాభదాయకంగా లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అన్న ఉద్దేశంతో మేనిఫెస్టోలో ప్రకటించినట్టుగానే కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడ్డ అతికొద్ది రోజులలోనే చక్కెరకరగారాన్ని సందర్శించి కర్మాగారం పునరుద్ధరణ దిశగా అడుగులు వేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు వాకిటి సత్యం రెడ్డి, మల్లాపూర్ మండల అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి, చెరుకు రైతు సంఘం నాయకులు మామిడి నారాయణరెడ్డి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# చలో విసి కార్యక్రమం విజయవంతం..అధ్యాపకులు

## సిపిఎస్ కు కావలసిన రూ.48 కోట్లు ఉస్మానియా నుండి ఇవ్వడానికి వీసీ అంగీకరించారు ...అధ్యాపకులు



సికింద్రాబాద్,వార్త మిర్రర్ మార్చి 6...... కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఓయూ లో పనిచేసే 200 మంది ప్రొఫెసర్లు చలో వి సీ కార్యక్రమాన్ని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల నుండి పరిపాలన భవనం కార్యాలయం వరకు నిర్వహించడం జరిగింది. దేశమంతటా ఓపిఎస్ కొరకు ఉద్యమాలు జరుగుతుంటే విచిత్రంగా ఉస్మానియా విశ్వవిద్యాలయంలో సిపిఎస్ కు ఉపాధ్యాయులు ఉద్యమాలు చేయాల్సినటువంటి పరిస్థితి దాపురించిందని అధ్యాపకులు వాపోయారు. తెలంగాణలోని ఏ విశ్వవిద్యాలయం లేనటువంటి ఎల్ఐసి లింక్ పెన్షన్ కేవలం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో మాత్రమే అమలులో ఉంది. దీని స్థానంలో సిపిఎస్ ను అమలు జరగాలని గత పది సంవత్సరాలుగా అధ్యాపకులు అనేక విధాలుగా ప్రాతినిధ్యం చేసిన మెమోరాండంలో సమర్పించిన ఎలాంటి ఫలితం కనిపించినందువల్ల సిపిఎస్ వల్ల నష్టపోయే అధ్యాపకులు ఏకతాటిపైకి వచ్చి చలో విసి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. పెద్ద సంఖ్యలో ఓయూ ప్రొఫెసర్ ఆర్ట్స్ కళాశాల వద్ద సమావేశం అయి, తమకు జరిగిన అన్యాయాల్ని గొంతే నినదీస్తూ మండుటలు మహిళా అధ్యాపకులు సైతం కదం కలపడం కనపడం కనిపించింది. ర్యాలీలో పాల్గొన్న అందరూ ఓయూ ప్రొఫెసర్ ఏకకంఠంతో తమకు జరిగిన అన్యాయాన్ని ప్రభుత్వానికి వినియోగించేలా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ర్యాలీ విసి కార్యాలయానికి చేరుకోగానే అక్కడ మరొకసారి అధ్యాపకులు అందరూ సమావేశమై విసిని వచ్చి మాట్లాడవలసిందిగా కోరడంతో విసి వారందరినీ సెనేట్ హాల్లోకి ఆహ్వానించి వారు చెప్పేటువంటి అన్ని అంశాల్ని సాధారంగా వినడం జరిగింది. అధ్యాపకులు నిర్వహించిన చలో వీసి ర్యాలీ ఎందుకు నిర్వహించాల్సి వచ్చిందో తాము ఎంత భయాందోళనలో తమ భవిష్యత్తుపై ఎంత అగమ్య గోచరంగా ఉన్నారు విసీ గారికి కళ్లకు కలిసినట్టుగా వివరించడం జరిగింది . విసి రిజిస్టర్ మరియు ఓ ఎస్ డి లు అధ్యాపకులతో సమావేశమైన దాంట్లో ఉన్నారు. తమకు ఎలాంటి రాజకీయాలతో కానీ భావజాలతో కానీ సంబంధం లేదని కేవలం మా యొక్క భవిష్యత్తుపై భరోసా కొరకు మాత్రమే తాము ఈ ప్రత్యక్ష కార్యచరణకు దిగవలసి వచ్చిందని అధ్యాపకులు ఈ సందర్భంగా విసి కి విషయాన్ని సిపిఎస్ పై సూటిగా అర్థం చేయించడం జరిగింది. అధ్యాపకుల బాధను అర్థం చేసుకున్న వీసీ గారు ఇంతకాలం తాము చేసిన ప్రయత్నాలని అధ్యాపకులకు వివరించే ప్రయత్నం చేశారు. సిపిఎస్ అమలుకై కావలసినటువంటి రూ. 48 కోట్ల రూపాయలని ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇవ్వడానికి సిద్ధంగా ఉందని విసి ఈ సందర్భంగా అధ్యాపకులకు తెలియజేశారు. అయితే ప్రభుత్వం నుండి మరికొన్ని క్లియరెన్స్ తీసుకోవాల్సింది ఉంది కాబట్టి ఈ అంశంపై ఒక కార్యాచరణను రూపొందించి దీన్ని అందరము కలిసి సాధించుకుందాం అని వీసి అధ్యాపకులకు హామీ ఇవ్వడం జరిగిందని అధ్యాపకులు పేర్కొన్నారు. మరో వైపు అధ్యాపకుల భవిష్యత్ కార్యాచరణ లో భాగంగా ప్రభుత్వానికి వివిధ రకాలుగా తమ డిమాండ్లను నెరవేరేవరకు వినతి పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు

## నూతనంగా షేటర్ల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



ఆలేరు వార్త మిర్రర్ మార్చి 06: ఆలేరు వ్యవసాయ మార్కెట్ లో గల నూతనంగా ఏర్పాటు చేసిన షేటర్ల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న మన ప్రియతమ నేత ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రేపు ఉదయం 11గంటలకు విచ్చేస్తున్నారు. కావున కాంగ్రెస్ కుటుంబ సభ్యులందరూ తప్పక హాజరు కాగలరు. యంఏ.ఎజాజ్ ఆలేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు.



## రుద్రమహా యజ్ఞ మహాశివరాత్రి వేడుకలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ని ఆహ్వానించిన లాలాపేట్ బిజెపి నేతలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 6.. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని లాలాపేట మున్సిపల్ గ్రౌండ్ లో శ్రీ శ్రీ ఉత్కల్ అఖండల మని పూజా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే 14వ రుద్ర మహా యజ్ఞ మహాశివరాత్రి వేడుకలకు హాజరుకావాలని కోరుతూ బుధవారం కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని బిజెపి యువమోర్చా అమర్ కుమార్, ప్రవీణ్ గౌడ్, బిజెపి జిల్లా కార్యదర్శి వీరన్న ఆహ్వాన పత్రికను అందజేశారు.



## అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్లు సీజ్

నడిగూడెం,మార్చి 6,(వార్త మిర్రర్) ప్రభుత్వ భూమి నుండి అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్లను సీజ్ చేసినట్లు ఎస్ ఐ జి అజయ్ కుమార్ తెలిపారు. మండలంలోని రామాపురం రెవిన్యూ పరిధిలో ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 190 లో అక్రమంగా మట్టిని త్రవ్వి తరలించుకొని వెళ్తున్నారని విశ్వసనీయ సమచారం మేరకు మండల రెవెన్యూ సిబ్బంది వెళ్లి 4 టిప్పర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా 4టిప్పర్ లను సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మండలంలో అక్రమంగా మట్టిని, ఇసుకను తరిలించిన వారి పైన చట్ట పరమైన చర్యలు ఉంటాయన్నారు.



## రావులపల్లి కలాన్ గ్రామంలో ఘనంగా శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవాలయ 12వ వార్షిక బ్రహ్మోత్సవములు

రంగారెడ్డి : శంకర్పల్లి: మార్చ్ 6 ( వార్త మిర్రర్ న్యూస్): శంకర్పల్లి మండల పరిధి రావులపల్లి కలాన్ లో గల మార్కండేయ స్వామి దేవాలయంలో 12వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవములు ఘనంగా జరిగాయి. స్వామివారికి ఉదయం పుణ్యవచనం అఖండ దీపారాధన గణపతి పూజ నవగ్రహ పూజ మరియు గణపతి హెూమం నిర్వహించారు తదుపరి రుద్రాభిషేకం అలంకరణ తర్వాత భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా రావులపల్లి పద్మశాలి సంఘం సభ్యులు ఈ కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా సాగడానికి సహకరించిన పెద్దలకు శాలువాలు కప్పి సన్మానించారు



## గంజాయి మొక్కల సాగు.. రైతు అరెస్ట్

శంకర్పల్లి: మార్చ్ 06: (వార్త మిర్రర్ న్యూస్): సైబరాబాద్ ఎస్ఓటి రాజేంద్రనగర్ పోలీసుల బృందం బుధవారం శంకర్పల్లి మండల పరిధిలోని రావులపల్లి కలాన్ గ్రామంలో దాడులు నిర్వహించారు. సుధీర్ (50) అనే రైతు తన వ్యవసాయ భూమిలో వందల సంఖ్యలో గంజాయి మొక్కలను పెంచుతున్నట్లు గుర్తించారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్న ఎక్సైజ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా కలకలం సృష్టించింది.



## రైతునేస్తం ద్వారా రైతులు సాంకేతిక పరిజ్ఞానం పొందుతారు

మిర్యాలగూడ, మార్చి :-6 ( వార్త మిర్రర్) రైతునేస్తం సక్రమంగా నిర్వహిస్తే ప్రయోజనం ఉంటుందని రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో పాల్గొన్న ఒకరిద్దరు రైతులు పేర్కొన్నారు. రైతునేస్తంను రాష్ట్రంలోని 110కేంద్రాలలో ఒకటైన మిర్యాలగూడ రైతువేదికలో రైతునేస్తం బుధవారం ప్రారంభించారు. రైతునేస్తం, రైతుబంధు అని పేర్లు పెడుతున్నారని పేరుకు తగ్గట్టు రైతుకు ఆదరణ లేదని రైతులు అన్నారు. రైతునేస్తం వల్ల రైతులు శాస్త్రవేత్తలతో సమానంగానూతన సాంకేతిక పరిజ్ఞానం పొందే అవకాశాలున్నాయని అధికారులు పేర్కొన్నారు. శాస్త్రవేత్తలతో చర్చించే అవకాశం నేస్తం వల్ల కలుగుతుందని అధికారులు పేర్కొన్నారు. ప్రారంభ కార్యక్రమంలో మిర్యాలగూడ రైతు వేదికలో స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఆర్డీఓ బి.చెన్నయ్య, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పి. నాగమణి, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎం.నర్సిరెడ్డి, మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీధర్, సహాయ కార్యదర్శి మధుబాబు, పిఎ సిఎస్ చైర్మన్లు, రైతులు, మిర్యాలగూడ, దామరచర్ల వేములపల్లి, మాడ్గులపల్లి అడవిదేవులపల్లి మండల వ్యవసాయాధికారులు గుర్రం సరిత, కల్యాణచక్రవర్తి, ఋషియేంద్రమణి, అర్చన, సైదానాయక్ లు పాల్గొన్నారు.




## యాదాద్రి జోన్ సందర్శించిన రాచకొండ కమీషనర్ తరుణ్ జోషి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 06 :

రాచకొండ కమిషనరేట్ పరిధిలోని పోలీసు స్టేషన్లలో సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి కమిషనర్ తరుణ్ జోషి ఐపిఎస్ బుధవారం రోజు యాదాద్రి జోన్ పరిధిలోని యాదగిరి గుట్ట పోలీస్ స్టేషన్, యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహా స్వామీ దేవాలయం కంట్రోల్ రూమ్, ఆలేరు పోలీస్ స్టేషన్ ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ వారిని దర్శించుకున్నారు. అనంతరం అధికారులు మరియు సిబ్బందితో మాట్లాడి యాదగిరి గుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ లోని రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు, సీసీటీవీల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. యాదాద్రి దేవాలయ సెక్యూరిటీ ఏర్పాట్లు సమీక్షించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ యాదాద్రి రాజేశ్ చంద్ర ఐపిఎస్ తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.



## మృతుడు స్వామి కుటుంబానికి అండగా నిలిచిన గ్రామ ప్రజలు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 06 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఎలిమినేటి స్వామి కుటుంబానికి అండగా నిలిచిన గ్రామ ప్రజలు. గత నెల 27 న అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన ఎలిమినేటి స్వామి కుటుంబం దయనీయ పరిస్థితికి చలించి మనకు తోచిన సాయం అందిద్దాం అనే వాట్సప్ మెసేజ్ ద్వారా దయార్థ్ర హృదయులు ఇచ్చిన మొత్తం ఆర్థిక సహకారం 51000 రూపాయల నగదును స్థానిక ఎంపీటీసీ యాస కవిత ఇంద్రా రెడ్డి మరియు మాజీ మార్కెట్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డిల చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందచేసి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబ సభ్యులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు ఎలిమినేటి మురళి, మాజీ అధ్యక్షులు వెల్మెకన్య సత్యనారాయణ, ఎలిమినేటి యెలేందర్, పైళ్ళ ప్రశాంత్, ఎలిమినేటి సత్తయ్య మేస్త్రి, బాసాని శంకర్, వెల్మకన్య ప్రశాంత్, ఎలిమినేటి సత్తయ్య, పైళ్ళ రాములు, ఎలిమినేటి నరసింహ, వెల్మెకన్య మత్స్యగిరి, ఎలిమినేటి కిష్టయ్య, పేరబోయిన మధు, ఎలిమినేటి సురేష్, ఎలిమినేటి శాంతి, ఎలిమినేటి మహేష్ ఎలిమినేటి నరేష్ కోల మనోజ్, లోడి ప్రదీప్,తదితరులు పాల్గొన్నారు.






## ఇటీవల యాస రంగారెడ్డి తల్లి మృతి చెందినందున వారిని పరామర్శించిన ఆలేరు తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 06 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో బి.ఆర్. యస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి యాస.రంగారెడ్డి తల్లి ఇటీవల పరపమదించడం జరిగింది.ఆమె మృతిపట్ల ప్రగాఢ సానుభూతి తెలియచేసి, వారి కుటుంబ సభ్యులను ఆలేరు తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతమహేందర్ రెడ్డి మరియు స్థానిక నాయకులతో కలిసి పరామర్శించిన బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్ .ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ ,కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, స్థానిక యమ్.పి.టి.సి యాస కవిత ఇంద్రారెడ్డి ,జిల్లా నాయకులు కొరె బిక్షపతి , యాస ఇంద్రారెడ్డి మండల నాయకులు నాతి స్వామి , నాతి రాజు,మొరిపిరాల యూపీఎస్ ప్రధానోపాధ్యాయుడు యాస పద్మారెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.



## ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేయాలని, సాగర్ నీటి విడుదల చేసి పంటలను కాపాడాలని బిఆర్ఎస్ ధర్నా

మిర్యాలగూడ, మార్చి:- 6 ( వార్త మిర్రర్) ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేయాలని, నాగార్జునసాగర్ ఎడమ కాల్వకు నీరు విడుదల చేసి ఎండి పోతున్న పంటలను కాపాడాలని రాష్ట్ర మాజీ సిఎం, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కె.చంద్రశేఖరరావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీ.రామారావు పిలుపుమేరకు మన మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో స్థానిక రెవెన్యూ డివిజన్ కార్యాలయం ముందు పార్టీ శ్రేణులు బుధవారం ధర్నా నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా రైతులు, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, అభిమానులు కార్యకర్తలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున హాజరై ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో డీఏఓ కి విజ్ఞాపన పత్రం అందజేశారు. ఇందులో భాగంగా వెంటనే 25 లక్షల 43 వేల మంది లబ్ధిదారుల నుంచి దాదాపు 20వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం వసూలు చేయాలని నిర్ణయించిందో అట్టి నిర్ణయాన్ని మానుకొని చేసి వెంటనే ప్రభుత్వమే ఉచితంగా ఎల్ఆర్ఎస్ ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎడమ కాల్వకు నీళ్లు విడుదల చేసి రానున్న వేసవికాలంలో ప్రజలకు తాగునీరు, సాగునీరుకి ఎద్దడి లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జీఓ నెంబర్ 58, 59 బిఆర్ఎస్ ప్రభుత్వం ఏదైతే చేపట్టిందో ఆ జీఓను కొనసాగించి పేద ప్రజలకు ఒక భరోసాని కల్పించి వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల నల్గొండ జిల్లా ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్, రైతుబంధు జిల్లా మాజీ అధ్యక్షులు చింత రెడ్డి శ్రీనివాసరెడ్డి, మిర్యాలగూడ మండల ఎంపీపీ నూకల సరళ హనుమంతరెడ్డి, అడవిదేవులపల్లి ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్, జడ్పిటిసి కుర్ర సేవ్యానాయక్, నల్గొండ జిల్లా జడ్పీ కోఆప్షన్ సభ్యులు మోహీస్సన్ అలీ, అన్ని మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాలుట్ల బాబయ్య ,మట్టపల్లి సైదయ్య యాదవ్, నామిరెడ్డి కరుణాకర్రెడ్డి, బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ గౌడ్, మహిళ విభాగం అధ్యక్ష , కార్యదర్శులు పెండ్యాల పద్మ, కొదాటి రమా, రాఖీ పెరుమళ్ల, అన్ని గ్రామాల మాజీ సర్పంచ్లు, ఎంపిటీసీలు, పట్టణం, అన్ని మండలాల అన్ని విభాగాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.



## స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కవిత, జడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 06 :యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీ నందు గల స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో శాసనమండలి సభ్యురాలు కల్వకుంట్ల కవితతో పాటు వెంకటేశ్వర స్వామి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్న జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## శ్రీ యాదగిరి లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్న భువనగిరి బిజెపి పార్లమెంటు అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 06 : శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న భువనగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్, తెలంగాణ ఉద్యమకారుడిగా, తెలంగాణ కోసం పోరాటం చేసి, మలి దశ ఉద్యమంలో తనకంటూ ఒక ప్రత్యేక పేరు సంపాదించుకొని, గత ప్రభుత్వ హాయంలో టిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేసి పార్లమెంట్ సభ్యునిగా విజయం సాధించి, భువనగిరి పార్లమెంట్ అభివృద్ధి దాతగా పేరుగాంచి, ఎన్నో అభివృద్ధి పనులు చేసి, ప్రజల కోసం ఇంకా ఏదైనా సాధించాలని సంకల్పంతో, ప్రతి ఒక కుల మత భేదాలు లేకుండా, అన్ని వర్గాలకు అభివృద్ధి అందాలని, మాజీ ముఖ్యమంత్రిని కెసిఆర్ ని ఎదిరించిన ఏకైక వ్యక్తి, బూర నర్సయ్య గౌడ్, కెసిఆర్ ప్రభుత్వాన్ని, గద్ద దించడంలో తన పాత్ర పోషించి , ప్రజలకు సేవ చేసే, పార్టీలో చేరి, ప్రజల కోసం, ప్రజల సేవ కోసం, ఎవరినైనా ఎదిరించే సత్తా ఉన్న నాయకుడు బూర నర్సయ్య గౌడ్, ప్రజా సేవే లక్ష్యంతో బోనగిరి పార్లమెంటు బిజెపి పార్టీ కమలం పువ్వు అభ్యర్థిగా, మరొకసారి ప్రజా సేవ చేయడానికి మన ముందుకు వస్తున్న బూర నర్సయ్య గౌడ్ కి ప్రతి ఒక్కరు ఆశీర్వాదం ఇవ్వాలని కోరుకుంటూ జై బూర నర్సయ్య గౌడ్ అంటున్న బిజెపి నాయకులు, కార్యకర్తలు.



## సభా సంఘానికి స్వాగతం పలికిన జువ్వాడి సోదరులు

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, మార్చి 6. మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామంలో గల చక్కర కర్మగారాన్ని బుధవారం సభా సంఘం అధ్యక్షులు రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ప్రభుత్వ విప్ ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు అట్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం లకు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి కోరుట్ల పట్టణంలో పూల బొకేలు అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు, జువ్వాడ కృష్ణారావు, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నయీం, గడ్డం వెంకటేశ్, శ్రీరాముల అమరేందర్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రిజ్వాన్ నజ్జు, ఎంబెరి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## వాడపల్లి వద్ద 25 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం, వాహనం స్వాధీనం

మిర్యాలగూడ, మార్చి 6:- (వార్త మిర్రర్) అక్రమంగా ఆంధ్ర కు తరలించకపోతున్న 25 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం, బొలెరో వాహనాన్ని,ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు వాడపల్లి ఎస్సై ఇరుగు రవికుమార్ తెలిపారు. బుధవారం తెల్లవారుజామున వాడపల్లి సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా, ఐదుగురు వ్యక్తులు మహేంద్ర బొలెరో వాహనంలో 25 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని తెలంగాణ నుండి దాచేపల్లి వైపు తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. బియ్యాన్ని, వాహనాన్ని, నిందితులను స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ రవికుమార్ మాట్లాడుతూ అక్రమ దందాలకు పాల్పడే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# డిజిల్ దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

### లిరూ.6 లక్షల రూపాయలు ,700 లీటర్ల డీజిల్,మూడు ఇన్నోవా,ఒక జైలో వాహనం స్వాదీనం





మిర్యాలగూడ, మార్చి:- 6 ( వార్త మిర్రర్) గత కొన్ని రోజులుగా నల్గొండ మరియు సూర్యపేట జిల్లాలోని రహదారుల వెంబడి పార్క్ చేసియున్న లారిలను టార్గెట్ గా చేసి, డ్రైవరులు నిద్రమత్తులో ఉన్న సమయంలో లారీ డీజిల్ ట్యాంక్ తాళాలు పగులగొట్టిగాని లేదా స్క్రూలు తీసిగాని డీజిల్ ను దొంగిలించుకొని ఎవరికి ఎలాంటి అనుమానం రాకుండా ఇన్నోవా వాహనాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రనికి తరలించుచు నేరాలకు పాల్పడుతున్న ముఠాను నల్గొండ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. ఎస్పీ చందనాదీప్తి ఆదేశాల మేరకు, మిర్యాలగూడ డీఎస్పీ కే. రాజశేఖర్ రాజు పర్యవేక్షణలో మిర్యాలగూడ రూరల్ సిఐ కే.వీరబాబు ఆద్వర్యంలో వాడపల్లి ఎస్ఐ, సిబ్బంది, సిసిఎస్ హెడ్ కానిస్టేబుల్ విష్ణు సహాయంతో ఇట్టి నేరాలకు పాల్పడుతున్న నేరస్తులను పట్టుకొని పలు నేరాలు చేధించి తదుపరి నేరములు కాకుండా అడ్డుకొని అద్భుతమైన ప్రతిభతో పోలీస్ లపై ప్రజలకు ఉన్న నమ్మకాని మరింత పెంచడం జరిగినదన్నారు. నల్గొండ జిల్లాలో నేరాలు చేస్తే పోలీస్ లకు పట్టుబడుతామనే భయాన్ని నేరస్తులకు కలిగించడం జరిగినది. నిందితులు వి బాణావత్ బాలబద్దునాయక్ ఏ బాలు నాయక్, వృత్తి వ్యవసాయం, నివాసం సీతారాంపురం తండా గ్రామం, బోల్లపల్లి మండలం, పల్నాడు జిల్లా, బాణావత్ గోవింద్ నాయక్ వృత్తిబీ వ్యవసాయం, నివాసం సీతారాంపురం తండా గ్రామం, బోల్లపల్లి మండలం, పల్నాడు జిల్లా,మేరజుత్ శ్రీను నాయక్ వృత్తి వ్యవసాయం, నివాసం సీతారాంపురం తండా గ్రామం, బోల్లపల్లి మండలం, పల్నాడు జిల్లా, ముడావత్ వెంకటేశ్వర్లు నాయక్ వృత్తి వ్యవసాయం, నివాసం సీతారాంపురం తండా గ్రామం, బోల్లపల్లి మండలం, పల్నాడు జిల్లా,వద్య రాజు నాయక్ వృత్తి ఆటొ డ్రైవర్, నివాసం కొత్తపల్లి గ్రామం, నేరేడుగొమ్ము మండలం నల్లగొండ జిల్లా, మేరజుత్ బాబ్రీ నాయక్ కూలి సీతారాంపురం తండా గ్రామం, బోల్లపల్లి మండలం, పల్నాడు జిల్లాకు చెందిన సొంత గ్రామం సీతారాంపురం తండా, పల్నాడు జిల్లా నుండి 3 ఇన్నోవా వాహనాలు ఒక జైలో వాహనాలలో రాత్రి సమయంలో నల్గొండ, సూర్యపేట జిల్లా పరిదిలోని హైవేల వెంట పార్క్ చేయబడి ఉన్న లారిలను టార్గెట్ చేసి, డ్రైవర్లు నిద్రమత్తులో ఉన్నది గమనించి లారీ డీజిల్ ట్యాంక్ తాళాలు పగులగొట్టిగాని లేదా స్క్రూలు తీసిగాని పైప్ సహాయంతో డీజిల్ ను క్యాన్లలో నింపుకొని వారి యొక్క ఇన్నోవా, జైలో వాహనాలలో ఎవరికి ఎలాంటి అనుమానం రాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తరలించి , దొంగిలించిన డీజిల్ ను అమ్ముకొని సొమ్ము చేసుకునేవారన్నారు. అదేవిధంగా గత నెల రోజులుగా దామరచర్ల మండలం కొండ్రపోల్ గ్రామానికి చెందిన నేనవత్ టాకు నాయక్ అలియాస్ టాగూరు అను అతడు వీరి వద్ద నుండి సుమారు 1500 లీటర్ల డిజిల్ ను తక్కువ దరకు కొనుగోలు చేశారన్నారు. సదరు వ్యక్తి నుండి ప్రస్తుతం 700 లీటర్ల డిజిల్ ను స్వాదినపరుచుకొన్నారన్నారు. ప్రస్తుతం అతడు పరారీలో ఉన్నాడు. నేర పరిశోధనలో భాగంగా బుధవారం తెల్లవారుజామున వాడపల్లి ఎస్ఐ తన సిబ్బంధితో కలసి పెట్రోల్లింగ్ లో భాగంగా ఆర్టీఎ బార్డర్ చెక్ పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీ చేయుచుండగా అదే సమయంలో సదరు నేరస్తులు ఆరుగురు రెండు రెండు ఇన్నోవా వాహనాలలో ఆంధ్ర వైపుకు వెళ్తుండగా, వారిపై అనుమానం కలిగి వాహనాలను తనిఖీ చేయగా వాటినందు డీజిల్ క్యాన్లు, పైప్ లు కలిగి ఉండగా వారిని పట్టుబడు చేసి విచారించగా సదరు వ్యక్తులు చేసిన నేరంను ఒప్పుకున్నారన్నారు. కేసులను చేధించి ప్రజలకు పోలీసుల పై మరింత నమ్మకం కలిగేలాచేసిన మిర్యాలగూడ రూరల్ సిఐని, వాడపల్లి ఎస్ఐ, వారి సిబ్బంది ని ఎస్పి గారు అబినందించడం జరిగింది. నిందితులపై వాడపల్లి పోలీస్ స్టేషన్లో సెక్షన్ 379 ఐపీసీకింద 4కేసులు,మిర్యాలగూడ ఒన్ టౌన్లో 2 కేసులు 379 ఐపీసీ, మిర్యాలగూడ రూరల్ లో 2 కేసులు ఐపీసీ, 379 ఐపీసి వేములపల్లిలో 3 దొంగ తనాలు 379 ఐపీసీ,379 ఐపీసీ, మాడ్గులపల్లి 379 ఐపీసీ చిట్యాల లో 3 379 ఐపీసీ 379 ఐపీసీ, 379 ఐపీసీ నార్కట్పల్లిలో అండర్ సెక్షన్ 379 ఐపీసీ కట్టంగూర్లో ఒకటి అండర్ సెక్షన్ 379 ఐపీసీ కింద కేసులు నమోదై ఉన్నాయన్నారు



## బిజెపి శక్తివందన్ మహిళా స్వయం సహాయక సంఘాల సమావేశానికి మంచి స్పందన

సికింద్రాబాద్,వార్త మిర్రర్ మార్చి 6..భారతీయ జనతా పార్టీ సికింద్రాబాద్ అసెంబ్లీ కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సీతాఫల్ మండి నామల గుండులోని బిఎన్ఆర్ గార్డెన్ లో నిర్వహించిన శక్తివందన్ మహిళా స్వయం సహాయక సంఘాలు, ఎన్జీవో ల సంపర్క్ అభియాన్ మహిళల తో కూడిన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రసంగాన్ని ఎల్ఈ డి స్క్రీన్ ద్వారా వారి యొక్క శక్తి వందన్ ప్రసంగాన్ని తిలకించడం జరిగింది. పైన తెలిపిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహంకాళి సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, అసెంబ్లీ నాయకులు ప్రబారి రాంభూపాల్ గౌడ్,కనకట్ల హరి, పోచయ్య యాదవ్,ప్రభు గుప్తా, యస్. మహేష్, ఆకారం రమేష్,ప్రకాష్ గౌడ్,శారదా మల్లేష్,మేకల కీర్తి,రాజేశ్వరి, భానుమతి,సత్యవతి, లావణ్య, కన్నబిరామ్, అంబాల రాజేశ్వర్, రాముపర్మ, హనుమంతు,నేతి సత్యనారాయణ, దత్తు తదితరులు పాల్గొన్నారు.



## గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి

మిర్యాలగూడ, మార్చి :- 6 (వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలోని చింతపల్లి క్రాస్ రోడ్ లో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని చిలుముల భాను ప్రసాద్ (23) మృత్యువాత పడ్డారు. ఓన్ టౌన్ ఎస్ఐ శ్రీనునాయక్ తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ పట్టణం గాంధీనగర్ కు చెందిన మృతుడు భానుప్రసాద్ స్థానిక మున్సిపాలిటీలో ఆటో డ్రైవర్ గా విధులు నిర్వహిస్తాడని తెలిపారు. బుధవారం సుమారు నాలుగు గంటల సమయంలో నార్కట్ పల్లి- అద్దంకి రహదారిపై ద్విచక్ర వాహనంపై వెళుతుండగా చింతపల్లి క్రాస్ రోడ్డు సమీపంలో గుర్తుతెలియని వాహనం బలంగా ఢీ కొట్టి ఈడ్చుకెల్లడంతో, తీవ్ర గాయాల పాలై మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



## డిసిపి తో సమావేశమైన ఏరియా జిఎం

మంచిర్యాల డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్(డిసిపి) గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అశోక్ కుమార్ ఐపీఎస్ ను బుధవారం మంచిర్యాల పట్టణంలోని డీసీపీ కార్యాలయంలో సింగరేణి ఏరియా జిఎం ఏ మనోహర్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి,మొక్కను బహుకరించి,శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలు అంశాలపై ఆయనతో చర్చించారు.





## సింగరేణి అభివృద్ధిలో కార్మికులది కీలక పాత్ర

### సింగరేణిని అగ్రస్థానంలో నిలపండి

### అధికారుల సంఘం నాయకులకు సిఎండి బలరాం పిలుపు

మందమర్రి మార్చి 6బీ వార్త మిర్రర్ ప్రతినిధి

సింగరేణి అభివృద్ధిలో కార్మికులతో పాటు అధికారులది అత్యంత కీలకమైన పాత్ర అని, సంస్థ స్థితిగతులను కార్మికులకు వివరిస్తూ, సంస్థ పురోభివృద్ధికి మరింత అంకితభావంతో పని చేయాలని సింగరేణి సంస్థ చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్(సిఎండి) ఎన్ బలరామ్ సింగరేణి అధికారులను కోరారు.హైదరాబాద్ సింగరేణి భవన్లో బుధవారం సింగరేణి వ్యాప్త కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(సిఎంఓఏఐ)నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముందుగా కంపెనీ ఉత్పత్తి వ్యయం, బొగ్గు అమ్మకం, ప్రస్తుతం కంపెనీ ఎదుర్కొంటున్న ఆర్థిక పరిస్థితులు తదితర అంశాలను వారికి కూలంకషంగా వివరించారు.నేటి పోటీ మార్కెట్లో సింగరేణి నిలదొక్కుకోవాలంటే ఉత్పాదకత మరింత పెరగాలని, దీనికోసం ప్రతి అధికారి, కార్మికుడు పూర్తి పని గంటలు సద్వినియోగం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా అధికారులు ఉద్యోగులను చైతన్య పరుస్తూ ముందుకు నడపాలని సూచించారు.సంస్థను అభివృద్ధి పథంలో నడపాలంటే ఇంకా చేపట్టాల్సిన నిర్మాణాత్మక చర్యలు సూచించాలని అధికారులు కోరారు. కంపెనీకి సంబంధించిన అన్ని విషయాలు ప్రతి కార్మికుడికి తెలియాలన్న ఉద్దేశంతో మల్టీ డిపార్ట్మెంట్ టీమ్ లను ఏర్పాటు చేసి, ప్రతి గని కి పంపిస్తున్నామని, వీటిని మరింత విస్తృత పరచాల్సిన అవసరం ఉందన్నారు.కంపెనీని లాభదాయకంగా నడిపిస్తే కార్మికులతో పాటు అధికారులకు సైతం తగిన విధంగా ప్రోత్సాహకాలు ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈసందర్భంగా సంఘం నూతన అధ్యక్షుడు లక్ష్మీపతి గౌడ్, ప్రధాన కార్యదర్శి పెద్దినరసింహులు సారధ్యంలో 12 ఏరియాలో అధికారుల సంఘం కమిటీల నాయకులు సిఎండి బలరాం ను ఘనంగా సన్మానించారు.అనంతరం సంఘం అధ్యక్షుడు లక్ష్మీపతి గౌడ్ మాట్లాడుతూ,సింగరేణి సంస్థలో ముఖ్యమైన మూడు డైరెక్టర్ పోస్టులలో పని చేసిన అపార అనుభవంతోపాటు కార్మికులతో కలిసిపోయి, వారి కష్టసుఖాలు తెలిసిన వ్యక్తిగా ఉన్న ఎన్ బలరామ్ ను సంస్థ సిఎండి గా రాష్ట్ర ప్రభుత్వం నియమించడం ఎంతో హర్షించదగిన విషయమన్నారు. ఆయన సారథ్యంలో కంపెనీ మరెంతగానో అభివృద్ధి చెంది, దేశంలో అగ్రస్థానంలో నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.అదేవిధంగా సంస్థ కోసం 24 గంటలు పని చేసే అధికారులకు సైతం తగిన ప్రోత్సాహం కల్పించాలని కోరారు. అధికారులకు ఉచిత ల్యాప్ టాప్ లు అందజేయాలని, ఉన్నత చదువులు చదివే అధికారుల పిల్లలకు కార్మికులకు మాదిరిగానే ఫీజ్ రియంబర్స్మెంట్ సౌకర్యం కల్పించాలని కోరారు.ఈసందర్భంగా సిఎండి బలరాం స్పందిస్తూ ఈ అంశాలను పరిశీలించి,తగునిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేషన్ జిఎం ఎం సురేష్,సిఎంఓఏఐ సింగరేణి స్థాయి ఉపాధ్యక్షుడు పొనుగోటి శ్రీనివాస్, పి రాజీవ్ కుమార్, సహాయ కార్యదర్శులు ఆర్ కిరణ్ రాజ్ కుమార్, సిహెచ్ రాజగోపాల్, కోశాధికారి ఇ నరేష్, సహాయ కార్యదర్శి బి రాజగోపాల్ అన్ని ఏరియాలోని సిఎంఓఏఐ అధ్యక్ష,కార్యదర్శులు నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన సిఐ,ఎస్ఐలకు ఘన సన్మానం - బిఆరెస్ నాయకులు ,-

మందమర్రి మార్చి 6: వార్త మిర్రర్ ప్రతినిధి మందమర్రి సర్కిల్ నూతన సిఐ గా కే శశిధర్ రెడ్డి,పట్టణ నూతన ఎస్ఐ గా ఎస్ రాజశేఖర్ లు బాధ్యతలు స్వీకరించగా వారి ఇరువురని బుధవారం పోలీస్ స్టేషన్లో పట్టణ బిఆర్ఎస్ నేతలు మర్యాద పూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జె రవీందర్,టిబిజికెఎస్ నాయకులు మేడిపల్లి సంపత్, ఓ రాజశేఖర్, నాయకులు బండారి సూరిబాబు,మద్ది శంకర్, బోరిగం వెంకటేష్,ఎండి అబ్బాస్,మేడిపల్లి మల్లేష్,తోట సురేందర్,పల్లె నర్సింహులు, బర్ల సదానందం,తొగరి వెంకన్న, సీపెల్లి సాగర్,సీనియర్ నాయకులు, వార్డ్ అధ్యక్షులు, యువజన, విద్యార్థి, సోషల్ మీడియా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలి

మందమర్రి మార్చి 6: వార్త మిర్రర్ ప్రతినిధి

డీజే,వాటి శబ్దాలతో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి, పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ లు డిజే నిర్వాహకులకు సూచించారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో డీజే నిర్వాహకులు కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, హృద్రోగులకు, చిన్న పిల్లలకు డిజే శబ్దాలతో ఇబ్బందులు కలుగుతాయని రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో డీజే లపై నిషేధాజ్ఞాలు కొనసాగుతున్న తెలిపారు. ఎన్నికల ప్రచారంలో సైతం డీజే శబ్దాలతో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, పెళ్లిలో సైతం రాత్రి 10 గంటల తర్వాత డిజెలకు అనుమతులు లేవన్నారు.ఈకార్యక్రమంలో డిజే నిర్వాహకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## నారిశక్తి వందన అభియాన్ లైవ్ షో కార్యక్రమం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 06

మునుగోడు నియోజకవర్గ చౌటుప్పల్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని శ్రావణ్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన లైవ్ షో కార్యక్రమాన్ని నాయకులు, మహిళలు వీక్షించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పశ్చిమ బెంగాల్ రాష్ట్రం నుండి మాట్లాడిన ప్రత్యక్ష కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాట్లాడుతూ.. ప్రతి మహిళ ఆర్థికంగా, మహాశక్తిగా ఎదగాలని అన్నారు. మహిళలు 33% రిజర్వేషన్లు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు బిజెపి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రమణ గొని శంకర్ అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్, గుజ్జుల సురేందర్ రెడ్డి, పోలోజు శ్రీధర్ బాబు, దాసోజు బిక్షమాచారి, ఎసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకని మల్లేశం, ఉడుగు సంధ్య, చీకూరి వెంకటేశం, బిజెపి నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## త్వరలో బస్టాండులో చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తా

### చౌటుప్పల్ ఆర్టీసీ కార్మికులకు దుస్తుల పంపిణీ

### బాలాజీ షాపింగ్ మాల్ యజమాని కృష్ణారాం చౌదరి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 06చౌటుప్పల్ ఆర్టీసీ బస్టాండ్లో ప్రయాణికుల సౌకర్యార్థం త్వరలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తానని చౌటుప్పల్ లోని శ్రీ బాలాజీ షాపింగ్ మాల్ యజమాని కృష్ణారాం చౌదరి తెలిపారు. చౌటుప్పల్ చిట్యాల నార్కెట్పల్లి ఆర్టీసీ బస్ స్టేషన్ లలో పనిచేసే ఔట్సోర్సింగ్ సిబ్బందికి చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ బాలాజీ షాపింగ్ మాల్ యజమాని కృష్ణ రామ్ చౌదరి తన సొంతంగా డ్రెస్ మెటీరియల్ కుట్టించి బుధవారం చౌటుప్పల్ బస్టాండ్ ఆవరణలో వారికి తన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ ఆర్టిసి కంట్రోలర్ బి ఆనంద్ రావు మాట్లాడుతూ... ఆర్టీసీకి నిరంతరం సేవలు అందిస్తున్న స్వీపర్లకు డ్రస్ మెటీరియల్ అందజేసిన వారిని అభినందించారు. అనంతరం వారికి సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని నార్కట్ పల్లి డిఎం ఆదేశాల మేరకు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం కృష్ణారాం చౌదరి మాట్లాడుతూ.. ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ప్రయాణికుల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో పాటు మరి ఏ ఇతర అవసరాలు ఉన్న ప్రయాణికుల కొరకు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కంట్రోలర్ బి ఆనంద్ రావు, విలేజ్ బస్ ఆఫీసర్ బి రామచంద్రం, ఏ శ్రీనివాస్, పి యాదయ్య, శ్రీను, సుగుణమ్మ, లక్ష్మమ్మ, పారిజాత, సంతోష కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎం పీ ఓ వెంకటేశ్వరరావు

## మాకు దేవుడితో సమానం : ఆదివాసి గ్రామాల ప్రజలు

### -సమస్యల పరిష్కారానికి తక్షణం స్పందించే గుణం ఆయన సొంతం - మడివి రమేష్

### -ఎంపీవోను కలిసిన 9 వలస ఆదివాసి గ్రామాల ప్రజలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మార్చి 06(వార్త మిర్రర్):ఆదివాసి గ్రామాలను చూసిన అధికారి నేటి వరకు లేదని, కానీ ప్రస్తుతం పినపాక మండలానికి వచ్చిన ఎంపీఓ వెంకటేశ్వరరావు సమస్య తెలపగానే తమ గ్రామాలకు వచ్చారని, గతంలో తాగునీటి కోసం అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నామని పినపాక మండలంలోని తొమ్మిది ఆదివాసి వలస గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. పినపాక మండలం, సుందరయ్య నగర్ గ్రామంలో తాగు నీటి సమస్యను తెలుసుకొని తమ గ్రామానికి వచ్చి వెంటనే స్పందించి తమ గ్రామానికి తాగునీరు అందించారని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం నాయకులు మడివి రమేష్ అన్నారు. ఆ నమ్మకంతోనే 9 గ్రామాల వలస ఆదివాసి ప్రజలం పినపాక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీఓ వెంకటేశ్వరరావును కలిసి సమస్యలు తెలిపామన్నారు. ఇలాంటి అధికారి ఉంటేనే తమ సమస్యలు దూరం అవుతాయని తెలియజేశారు. ఇంతకాలం తమ కష్టాలు విన్నవారు, తీర్చిన వారు లేరన్నారు. ఎంపీఓ వచ్చిన అనతి కాలంలోనే సమస్య తీరుతుంది అనే నమ్మకం మండలంలో కలిగిందన్నారు. వారి సమస్యలు విన్న ఎంపీఓ వెంకటేశ్వరరావు స్పందిస్తూ వెంటనే గ్రామాలను సందర్శిస్తానని,కొద్ది రోజుల్లోనే తాగునీటి సమస్యను జిల్లా, మండల అధికారుల సమన్వయంతో పూర్తి చేస్తానని తెలియజేశారు. తాను కేవలం తన విధులు మాత్రమే నిర్వహిస్తున్నానని కొత్తగా గ్రామాలకు చేసింది ఏమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో 9వలస ఆదివాసి గ్రామాల ప్రజలు పాల్గొని ఎంపీవో కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కాసుల వేటను ప్రారంభించిన కాంగ్రెస్ ప్రభుత్వం

మందమర్రి మార్చి 6: వార్త మిర్రర్ ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు నెలల్లోనే ఎల్అర్ఎస్ రెగ్యులరైజేషన్ హామీకి మంగళం పాడి,రాష్ట్ర ప్రజలపైన 20వేల కోట్ల రూపాయల భారం మోపేలా, ఎల్ఆర్ఎస్ కార్యక్రమాన్ని వేగవంతం చేస్తూ కాసుల వేటను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయానికి నిరసనగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ల పిలుపు మేరకు బిఆర్ఎస్ శ్రేణులు బుధవారం చెన్నూర్ నియోజకవర్గ కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఎన్నికల్లో గెలవడం కోసం అడ్డగోలుగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందని ఆరోపించారు.420 గ్యారంటీలు ఇచ్చి కేవలం ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుందన్నారు.గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అనేక అంశాల పైన అడ్డగోలుగా మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ నేడు అధికారంలోకి రాగానే నాలిక మడత పెడుతుందని,ఇందుకు తాజా ఉదాహరణ లేఔట్ రెగ్యులరైజేషన్ స్కీం అని తెలిపారు.ఈ స్కీమ్ అమలుపై గతంలో కాంగ్రెస్ ఉచితంగా అమలు చేయాలని డిమాండ్ చేసి,నేడు కోట్ల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఎల్ఆర్ఎస్ స్కీంతో ప్రజలు దాచుకున్న సొమ్మును కాంగ్రెస్ సర్కారు నిలువునా దోచుకోవడం,పేదల చెమట పైసలను ప్రభుత్వం కొల్లగొట్టడమే అవుతుందని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.ప్రజల నుంచి 20 వేల కోట్లను గంపగుత్తగా దోచుకోవడానికే రేవంత్ సర్కార్ వేసిన ఎత్తుగడే ఎల్ఆర్ఎస్ అని ఆరోపించారు.గతంలో కాంగ్రెస్ పార్టీ నేత ఉత్తమ్ కుమార్ రెడ్డి తాము అధికారంలోకి వస్తే ఎల్ఆర్ఎస్ ను ఉచితంగా అమలు చేస్తామని చెప్పిన మాటలు ఉత్త మాటలే తేలిపోయిందని ఎద్దేవా చేశారు.అదేవిధంగా ఎల్ఆర్ఎస్ రద్దు చేస్తామని మల్లు భట్టి విక్రమార్క చెప్పిన మాటలు వట్టి మాటలని అర్థమైపోయిందని,న్యాయపోరాటం చేస్తామన్న కోమటిరెడ్డి మాటలు కోతలుగానే మిగిలిపోయాయని వ్యంగాస్త్రాలూ సంధించారు.జీరో కరెంట్ బిల్లు అని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ పెద్దలు మరి జీరో ఎల్ఆర్ఎస్ మాటెందుకు తప్పారో



తెలపాలన్నారు.మాట తప్పడం కాంగ్రెస్ కు పుట్టుకతో తెలిసిన విద్య అని విమర్శించారు.డిసెంబర్ 9న రైతులకు 2 లక్షల రుణమాఫీ, 15 వేల రైతు భరోసా అధికారంలోకి రాగానే 2 లక్షల ఉద్యోగాలన్నారని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎల్ఆర్ఎస్ అనేది ప్రజలకు ఏమాత్రం లబ్ది చేకూర్చేందుకు ఉద్దేశించింది కాదు అని,కేవలం ప్రభుత్వ ఖజానాను నింపుకోవడానికి మాత్రమే ప్రభుత్వం ఈ స్కీంని ప్రవేశపెడుతుందని అడ్డగోలుగా మాట్లాడిందని,స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ హామీని పక్కనపెట్టి ఎల్ఆర్ఎస్ చార్జీలను వేగంగా వసూలు అయ్యేలా కార్యాచరణ చేపట్టాలని అధికారులకు ఆదేశించారన్నారు.ఎల్ఆర్ఎస్ పథకానికి దరఖాస్తు చేసిన 25.44 లక్షల మందికి ఉచితంగా రెగ్యులరైజేషన్ చేస్తామని దొంగ మాటలను కాంగ్రెస్ చెప్పి,నేడు వారి నుంచి ఎల్ఆర్ఎస్ చార్జీలను ముక్కు పిండి వసూలు చేసేందుకు నిర్ణయం తీసుకుందని ఆరోపించారు.ప్రతిపక్షంలో ఒకలా,ప్రభుత్వంలోకి రాగానే మరోలా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ తీరును ప్రజలు గమనిస్తున్నారన్నారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ పేరుతో ప్రజల సొమ్ము 20వేల కోట్ల రూపాయలను దోచుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### గతంలో ఎల్ఆర్ఎస్ వద్దు, భూములను

### ఉచితంగా క్రమబద్ధీకరిస్తామన్న కాంగ్రెస్ పార్టీ మాట తప్పింది

### అప్పుడు అడ్డగోలుగా మాట్లాడిన ఇప్పటి

### కాంగ్రెస్ మంత్రులు ,ఇప్పుడు నోరు ఎందుకు తెరవడం లేదు

### ఎల్ఆర్ఎస్ ద్వారా ప్లాట్ల రెగ్యులరైజేషన్ చేయాలని డిమాండ్

### దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



దేవరకొండ మార్చి 06 వార్త మిర్రర్ ::ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న 25.44 లక్షల మంది దరఖాస్తుదారులపై కనీసం లక్ష రూపాయల చొప్పున మొత్తం రూ.20వేల కోట్ల వరకు భారాన్ని మోపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ విమర్శించారు. బుధవారం దేవరకొండ నియోజకవర్గ కేంద్రంలో ఎలాంటి చార్జీలు లేకుండా ఎల్ఆర్ఎస్ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దేవరకొండ పట్టణంలోని బస్ స్టాండ్ వద్ద నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పాల్గొని మాట్లాడుతూ....ఎల్ఆర్ఎస్ పేరిట 25 లక్షల మంది దరఖాస్తుదారుల నుంచి రూ.20 వేల కోట్ల వరకు వారి రక్త మాంసాలను పీల్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు..ఎల్ఆర్ఎస్ను కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఉచితంగా అమలు చేస్తామంటూ హామీ ఇచ్చిన కాంగ్రెస్... అధికారంలోకి రాగానే ప్రజలను పీడిస్తున్నారని మండిపడ్డారు. అప్పుడు ఎల్ ఆర్ ఎస్ వద్దు అంటూ మాట్లాడిన రేవంత్, భట్టి విక్రమార్క, సీతక్క, కోమటిరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి వంటి కాంగ్రెస్ నేతలు ఇప్పుడు ఎందుకు మౌనం వహించారో ప్రజలకు చెప్పాలి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అడ్డగోలుగా మ్యానిఫెస్టోలో 420 హామీలు, 6 గ్యారెంటీలను ఇచ్చారని, కానీ బీఆర్ఎస్ అమలు చేసిన పథకాలు, కార్యక్రమాలనే కొనసాగిస్తున్నారని మండిపడ్డారు.ప్రజల నుంచి ఎలాంటి చార్జీలు లేకుండా ఎల్ఆర్ఎస్ ద్వారా ప్లాట్ల రెగ్యులరైజేషన్ చేయాలని అయన డిమాండ్ చేశారు. గతంలో ఇచ్చిన హామీకి కట్టుబడి ఉండాలని అన్నారు. గత ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ కోసం మార్గదర్శకాలు రూపొందించినప్పుడు, ఇదే కాంగ్రెస్ నేతలు అడ్డగోలుగా మాట్లాడినరు అని ఆయన అన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇచ్చిన హామీ మేరకు ఎల్ఆర్ఎస్ కార్యక్రమంలో ఎలాంటి చార్జీలు వసూలు చేయబోమని ప్రకటించాలని, లేకుంటే భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్,కంకణాల వెంకట్ రెడ్డి,ఎంపీపీ వంగల ప్రతాప్ రెడ్డి,బిఆర్ఎస్ మండలాల అధ్యక్షులు వెలుగురి వల్లపు రెడ్డి,రాజినేని వెంకటేశ్వర రావు,రమావత్ దస్రు నాయక్,వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,గాజుల ఆంజనేయులు,బోయపల్లి శ్రీనివాస్ గౌడ్,ముక్కమల్ల బాలయ్య,ఉజ్జిని విద్యాసాగర్ రావు,కేసాని లింగా రెడ్డి,మేకల శ్రీనివాస్ యాదవ్,రమావత్ మోహన్ కృష్ణ,ఉజ్జిని నరేందర్ రావు,మాధవరం జనార్ధన్ రావు,రమావత్ రమేష్,మునగాల అంజి రెడ్డి,మాల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి,కేతావత్ శంకర్ నాయక్,భగవంతు రావు,వేముల రాజు,బొడ్డుపల్లి కృష్ణ,రమావత్ తూలిసిరాం,రాఘవ చారి,ఎర్ర యాదగిరి,నాగవరం ప్రభాకర్ రావు,రమావత్ నర్సింహా,సిరాసనవడా శ్రీను,గొర్ల శ్రీనివాస్ యాదవ్,బొడ్డుపల్లి జయంత్,కుంభం నరేష్ గౌడ్,జయప్రకాష్ నారాయణ,రేపని ఇద్దయ్య,ఇలియస్,జెల రేణు గౌడ్,జనీబాబా, బాబా,సత్తార్, విజయ్,లక్ష్మణ్,గోవర్ధన్,హరిదాస్,హరికృష్ణ, వెంకట్, మల్లేష్, అంజి,నాగు,తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో యువజన కాంగ్రెస్ కార్యకర్తల కృషి ఎంతో ఉంది

### గ్రామస్థాయిలో యువజన

### కాంగ్రెస్ కార్యకర్తలు మరింత పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలి

### దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

### సీనియర్ కాంగ్రెస్ నాయకులు పిసిసి సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి



దేవరకొండ మార్చి 06 వార్త మిర్రర్ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం యువజన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేశారని కుందూరు జానారెడ్డి తనయుడు కుందూరు రఘువీర్ రెడ్డి అన్నారు. బుధవారం దేవరకొండ పట్టణంలోని పీ పీ ఆర్ ఫంక్షన్ హాల్ లో యువజన కాంగ్రెస్ యువ సమ్మేళనం యువజన కాంగ్రెస్ దేవరకొండ నియోజకవర్గం ఆధ్వర్యంలో నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ తన తండ్రి దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నుండి నాయకుల వరకు సత్సంబంధాలు ఉన్నాయని తెలిపారు. ఆయన కార్యకర్తలను ఆదుకొని అత్యవసర పరిస్థితుల్లో అభయహస్తం అందించారని తెలిపారు. బాలునాయక్ లాంటి వ్యక్తిని తయారు చేసింది జానారెడ్డి అన్నారు .రాబోవు రోజుల్లో పార్లమెంటు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అభ్యర్థి ఎవరైనా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ శ్రేణులు ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తలు శక్తి వంచన లేకుండా గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ పార్టీ ఆదేశాలను గౌరవిస్తూ తన గెలుపును గెలుపు కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని తెలిపారు. తన గెలుపు 32 వేలు కాగా పార్లమెంటు సభ్యుడు మెజారిటీ ఐదు లక్షలు ఉండాలని తెలిపారు. జానారెడ్డి అంటే కాంగ్రెస్ అంటే జానారెడ్డి అని తెలిపారు. ఆయన మేధస్సు కాంగ్రెస్ పార్టీకి అందించిన సేవలు ఆయన శిష్యరికంలో ఎదిగిన ప్రతి కార్యకర్త నేడు ఉన్నత స్థితిలో ఉన్నారని తెలిపారు. జానారెడ్డి ఇలాంటి వ్యక్తి నల్గొండ జిల్లాకు ఉండడం మనందరి అదృష్టమని తెలిపారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి.పార్లమెంట్ ఇంఛార్జి కోర్ర రామ్ సింగ్ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,లు మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ కార్యకర్తలను స్థానిక సంస్థ ఎన్నికల్లో గుర్తించాలని తెలిపారు. జడ్పిటిసిలుగా ఎంపీటీసీలుగా సర్పంచులుగా పార్టీ సేవలకు ఉపయోగపడతారని నమ్మితేనే రాజకీయ అవకాశాలు కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు అరుణ్ మీర్జా, నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గౌరీ రాజా రమేష్ యాదవ్, చిత్రియాల పిఏసిఎస్ చైర్మన్ జాల నరసింహారెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ ఎంఎస్ సిరాజ్ ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ, మాజీ సర్పంచ్ పున్నవెంకటేశ్వర్లు, బిక్కు నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ దేవేందర్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి నాయకులు జరుపుల లక్ష్మి ,దేవరకొండ మైనంపల్లి ఎంపిటిసి కోర్ర గౌతమి, నాగరాజు ,సుర్జిత్ యాదవ్, అంబేద్కర్, రమేష్ , వివిఆర్, సేవ. వెంకటయ్య పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు అన్ని సౌకర్యాలు కల్పించండి

## -ఎంపీడీఓ.రామకృష్ణ





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మార్చి 6, (వార్త మిర్రర్): ఉపాధి హామీ కూలీలు పనిచేసే ప్రదేశాలలో అన్ని సౌకర్యాలను కల్పించాలని, ఎటువంటి ఇబ్బంది లేకుండా వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకోని తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని పినపాక ఎంపీడీవో రామకృష్ణ ఆదేశించారు. బుధవారం పినపాక ఎంపీడీవో కార్యాలయంలో సెక్రటరీలు, ఉపాధి హామీ సిబ్బందితో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.పనులు కోరిన ప్రతి కుటుంబానికి వందరోజుల పనిని కల్పించాలని ఆదేశించారు. పని దినాలను పంచాయతీల వారీగా విభజించి ప్రతి ఫీల్డ్ అసిస్టెంట్ కు టార్గెట్లను నిర్దేశించామన్నారు. టార్గెట్ ప్రకారం పనుల డిమాండ్లు పెట్టి ప్రతి గ్రామంలో వేతనదారులకు విధిగా ఉపాధి పనులు కల్పించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారం పనుల్లో క్వాలిటీ, క్వాంటిటీ వుండే విధంగా వేతనదారులకు పనులు చేయించాలన్నారు. ఏప్రిల్, మేలో నెలలో ఎండల తీవ్రతను దృష్టిలో వుంచుకుని మండుటెండలో కాకుండా ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రమే వేతనదారులతో పనులు చేయించాలన్నారు. ప్రతి పనికి విధిగా ఫోన్లో ఫోటోలు, వీడియోలు తీసి భద్రపరచుకోవాలని అధికారులు అడిగినప్పుడు వాటిని వర్క్ ఫైల్స్ ఆధారంగా చూపించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీఓ వెంకటేశ్వరరావు, ఏపీఓ వీరభద్రస్వామి, సెక్రటరీలు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రారంభం కానున్న నంది వనపర్తి మహాశివరాత్రి ఉత్సవాలు

వార్త మిర్రర్ యాచారం, ఇబ్రహీంపట్నం ప్రతినిధి మార్చి 6 యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో కొలువైన నందీశ్వరుని బ్రహ్మోత్సవాలకు నందీశ్వర మహాక్షేత్రం ముస్తాబవుతుంది. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో జోరుగా ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఏడు అడుగుల మహానంది శివలింగం అమ్మవారి విగ్రహాలు ఎంతో ఆకర్షణీయంగా అలంకరిస్తారు కనుకు బ్రహ్మోత్సవాలకు ఆలయం ముస్తాబవుతుంది.మూడు రోజులపాటు జరిగే జాతరకు ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆలయ అనువంశి ధర్మకర్త పల్లా జయేందర్ రావు తెలిపారు. ఆసియా ఖండంలోని అతిపెద్ద నందిగా,అలాగే తెలంగాణ జిల్లాలలోని అతిపెద్ద కళత్మకైనా నంది విగ్రహం నందివనపర్తిలో కొలువు తీరడంతో మండలంలోనే కాకుండా వివిధ ప్రాంతాల నుండే కాకుండా మిగతా జిల్లా నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించుననట్లు ఆలయ ధర్మకర్త తెలిపారు. జాతరను 8,9,10 తేదీలలో మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించినట్లు నిర్వహిస్తారు.మహాశివరాత్రి సందర్భంగా శ్రీ నందీశ్వర ఆలయము నందు శివపార్వతి కళ్యాణ మహెూత్సవము,అభిషేకాదులు, రథమహెూత్సవము, బిల్వార్చన మొదలగు కార్యక్రమాలను నిర్వహిస్తారు. కావున భక్తులందరూ విచ్చేసి స్వామివారి అనుగ్రహమునకు పాత్రులుకాగలరు. ఈ క్షేత్రం అతి పురాతనమైనది శివలింగము,నందీశ్వరుడు, హనుమాన్,కుమార్ స్వామి, వినాయకుడు,మహాకాళి, నాగాదేవతలు,ప్రభూతి విగ్రహ పరివేష్టితమై శ్రీశ్రీశ్రీనందీశ్వర మహా క్షేత్రంగా ప్రసిద్ధి గాంచినది.ఆలయంలో ఆకాల మృత్యుహరణము, సర్వవ్యాధి నివారణం, గ్రహబాధ నివారణ మరియు సంతానము లేని వారికి సంతానము కలుగునని ప్రతీతి. ఆలయ విశిష్టత చరిత్రశ్రీ నందీశ్వర మహా క్షేత్రం ఆలయంలో నందీశ్వరుడు ఎలా వెలిశాడు? తెలుసుకునే ప్రయత్నంలో పూర్వీకులు చెప్పిన వివరాలు.. ఓ గోవు పొలంలో మేతమేస్తుండడం గ్రహించి ఆగ్రహానికి గురైన రైతు కర్రతో బలంగా బాధడంతో ఆ గోవు కాలు విరిగి కుంటుతు కుంటుతు వచ్చి నందివనపర్తిలో నిలిచి లింగంగా మారిందని పూర్వీకులు చెబుతుంటారు. ఇక్కడ నిలిచిన నందిని ఈరోజు నందీశ్వర మహా క్షేత్రంగా పిలవబడుతుంది.గుడి దాదాపు క్రీస్తు శకం 11వ శతాబ్దం నాటి అక్కన్న మాదన్నల కాలం నాటిది గా గుర్తించడం జరిగింది.నందీశ్వరాలయమును కొన్ని దశాబ్దాలుగా శిథిలావస్థలో ఉన్న అప్పటి ఇబ్రహీంపట్నం తాసిల్దార్ క్రీస్తుశేషులు పల్లా నాగేంద్రరావు 1967 వ సంవత్సరంలో పునర్నిర్మానించి నందీశ్వర ఆలయాన్ని ప్రారంభించారు. నందీశ్వర ఆలయాన్ని రెండున్నర మాసాలలో నే అన్ని పనులు పూర్తిచేసి 26-2-1969 సంవత్సరంలో తొలి మహాశివరాత్రి జరిపించారు. అప్పటి నుండి దాదాపు 55 సంవత్సరాలుగా ఆ మహానుభావుడు తదుపరి ఆయన వంశం వారే సొంత ఖర్చులతో మహా శివరాత్రి ఉత్సవాలు ఇతర కార్యక్రమాలు



జరిపించుచున్నారు. నంది జాతర బ్రహ్మోత్సవ కార్యక్రమాలునందీశ్వర ఆలయంలో మూడు రోజులపాటు నిర్వహించే బ్రహ్మోత్సవాల్లో భాగంగా 08శుక్రవారము ఉదయం6-00 గ?ల నుండి అఖండ దీపారాధన, కలశ స్థాపన, గణాధిపతి పూజ, మంటపారాధన, ధ్వజారోహణము, నిరంతర ఏకాదశ రుద్రాభిషేకములు రాత్రి 8-00 ఎగం౹౹ఎల మొదలు మహాశివరాత్రి జాగారము కార్యక్రమము, రాత్రి 12-00 గం౹౹ఎలకు లింగోద్భవము.09తేదీ నాడు శనివారం అభిషేకాదులు, ప్రత్యేక పూజలు, అన్నదానము, సా? 6-00 గం౹౹ఎలకు శ్రీవారి కళ్యాణ మహెూత్సవము.10తేదీ నాడు ఆదివారం ఉదయం6-00 గంటలకు రథోత్సవము, అభిషేకాదులు, శ్రీ పార్వతి దేవి అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చనలు, అష్టదిక్పాలక బలి, ముగింపు పూజ, అన్నదానము వివిధ కార్యక్రమాలు అంగర వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించినట్లు ఆలయ ధర్మకర్త తెలిపారు.మూడు రోజులపాటు ఘనంగా జాతర ఆలయ అనువంశి ధర్మకర్త పళ్ళ జయేందర్ రావు మాట్లాడుతూ నందివనపర్తి లోని నందీశ్వర మహా క్షేత్రంలో మూడు రోజులపాటు ఘనంగా జాతర నిర్వహిస్తాం. జాతరకు విచ్చేయుచున్న భక్తులకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. నందివనపర్తి జాతరకు మండల ప్రజలు చుట్టుపక్కల ప్రజలే కాకుండా తెలంగాణ జిల్లాలోని నలుమూలల నుంచి జాతరకు అధిక భక్తులు విచ్చేస్తారని అన్నారు. మా తండ్రి అయిన క్రీస్తు శేషులు పల్లా నాగేంద్రరావు 25 సంవత్సరాలు జాతర సాగించారు.స్వర్గీయులైన నాటినుండి 31సంవత్సరాల నుండి అనువంశి ధర్మకర్తగా సొంత ఖర్చుతో జాతర సాగిస్తున్నామని అన్నారు. జాతరకు విచ్చేయుచున్న భక్తులకు బస్సు సౌకర్యం కూడా కలదు. హైదరాబాద్ నుండి తాడిపర్తి వెళ్లే బస్సు జూబ్లీ బస్ స్టేషన్ నుంచి అలాగే ఇబ్రహీంపట్నం నుండి కందుకూరు వెళ్లే ఇబ్రహీంపట్నం బస్సు సౌకర్యం కలదు.

# మళ్లీ కొండెక్కి కూర్చున్న బంగారం ధర.. మరో ఏడాదిలో రూ. 80వేలకు

బంగారం ధర మళ్లీ కొండెక్కి కూర్చుంది. ఆకాశం వైపే చూస్తోంది. రికార్డులు బద్దలుకొడుతోంది. ప్రస్తుతం 24 క్యారెట్ల 10గ్రాముల పసిడి ధర అక్షరాలా 66 వేలు. ఇప్పుడే ఇలా ఉంటే.. వేసవిలో పెళ్లిళ్ల సీజన్ నాటికి పరిస్థితి ఏంటి? అని బెంబేలెత్తిపోతున్నారు జనం.%రెండేళ్లుగా బంగారం ధర స్థిరంగా లేదు. గతేడాది ఇదే సమయానికి 60 వేలు దాటితే.. ఇప్పుడు 65 వేల మార్క్ క్రాస్ చేసింది. 2018లో 30వేలున్న పది గ్రాముల పసిడి ధర.. ఆరేళ్లు గడిచేసరికి రెండింతలైంది. మరో ఏడాదిలోగా 80వేలకు చేరవచ్చున్నది ఒక అంచనా. ఢిల్లీలో 10 గ్రాముల మేలిమి బంగారం ధర మంగళవారం ఒక్కరోజే 800 రూపాయలు పెరిగింది. గత వారం రోజుల్లోనే పది గ్రాముల బంగారం ధర 2,300 పెరిగింది. దీన్ని బట్టే అర్థం చేసుకోవచ్చు పసిడి ధరల దూకుడు ఏ రేంజ్‌లో ఉందో. స్వతహాగా భారతీయ మహిళలు ఆభరణ ప్రియులు. పైగా శుభ సందర్భం ఏదైనా తాహతుకు తగ్గట్టు ఎంతోకొంత బంగారం కొనుగోళ్లు తప్పనిసరి. అందుకే కొనుగోళ్ల తాకిడి ఏమాత్రం తగ్గడం లేదు.పుత్తడి ఇంత ప్రియం ఎందుకవుతోంది..? అంటే.. అమెరికాలో ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు తగ్గడం.. ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు తగ్గిస్తుందన్న అంచనాలు.. ఆర్థిక అనిశ్చితి



కొనసాగడం.. ఇలా అనేక కారణాలు చెబుతారు ఎక్స్‌పర్ట్స్. దీనికి తోడు భౌగోళిక, రాజకీయ పరిణామాలు కూడా బంగారం ధరల్ని శాసిస్తాయి. సురక్షిత పెట్టుబడి మార్గాల్లో బంగారం కూడా ఒకటిగా మారడంతో పసిడి వైపు పెట్టుబడులు తరలివస్తున్నాయి. క్రిప్టోకరెన్సీల విలువ గణనీయంగా పెరగడంతో దానిని హెడ్జింగ్ చేసుకునేందుకు పసిడిపైనా పెట్టుబడులు పెడుతున్నాయి.

# మీ కారును ఇతర రాష్ట్రాలకు బదిలీ చేయాలా? ఈ పత్రాలు

కారు బదిలీ చేయాలంటే బదిలీ చేస్తున్న రాష్ట్రానికి జీవిత కాలపు పన్నును చెల్లించాలి. అంతకు ముందు కారు ఉన్న రాష్ట్రంలో మనం కట్టిన పన్ను రీఫండ్ కోసం దరఖాస్తున్నారు. అనంతరం కొత్త రోడ్డు పన్ను రసీదుతో పాటు కొత్త రాష్ట్రానికి జీవిత కాల ట్యాక్స్‌ను కడితే మీ కారు బదిలీ అవుతుంది. అయితే కార్ల బదిలీ కోసం చాలా మంది మధ్యవర్తులను ఆశ్రయిస్తారు. ఈ నేపథ్యంలో వారి అవసరం లేకుండా సింపుల్‌గా కారు బదిలీ కోసం ఎలాంటి పత్రాలో అవసరం. వాటిని ఎలా పొందాలి భారతదేశంలో చాలా మందికి సొంత కారు ఉండడం సాధారణ విషయంగా మారింది. ముఖ్యంగా పెరిగిన సౌకర్యాల నేపథ్యంలో సొంత కారు అనేది స్టేటస్ సింబల్‌లా మారింది. అందువల్ల ఉద్యోగస్తులు ఎక్కువగా సొంత కారును కొంటున్నారు. ఈ నేపథ్యంలో వారికి ఇతర రాష్ట్రాలకు బదిలీ అయ్యినప్పుడు కారు బదిలీ చేయించుకోవడం పెద్ద ప్రహసనంగా మారింది. కారు బదిలీ చేయాలంటే బదిలీ చేస్తున్న రాష్ట్రానికి జీవిత కాలపు పన్నును చెల్లించాలి. అంతకు ముందు కారు ఉన్న రాష్ట్రంలో మనం కట్టిన పన్ను రీఫండ్ కోసం దరఖాస్తున్నారు. అనంతరం కొత్త రోడ్డు పన్ను రసీదుతో పాటు కొత్త రాష్ట్రానికి జీవిత కాల ట్యాక్స్‌ను కడితే మీ కారు బదిలీ అవుతుంది. అయితే కార్ల బదిలీ కోసం చాలా మంది మధ్యవర్తులను ఆశ్రయిస్తారు. ఈ నేపథ్యంలో వారి అవసరం లేకుండా సింపుల్‌గా కారు బదిలీ కోసం ఎలాంటి పత్రాలో అవసరం. వాటిని ఎలా పొందాలి? ఎలా కారును రాష్ట్రాల మధ్య బదిలీ చేయాలనే అంశాల గురించి ఓ సారి తెలుసుకుందాం. ఎన్ఓసీమీ కారుకు ఎలాంటి జరిమానాలు పెండింగ్ లేవని రుజువు చేస్తూ ట్రాఫిక్ పోలీసులు ఇచ్చే ఎన్ఓసీనేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరోకి సంక్షిప్తంగా ఎన్‌సీఆర్‌బీ నుంచి వచ్చిన నివేదిక. ఇది కారు దొంగిలించబడలేదు లేదా ఏదైనా ప్రమాదానికి గురికాలేదని స్పష్టం చేస్తుంది. అయితే ఈ పత్రం కొన్ని రాష్ట్రాలకు మాత్రమే ఇది అవసరం.ఎన్ఓసీకు కావాల్సిన పత్రాలుట్రాఫిక్ డిప్యూటీ కమిషనర్‌కి దరఖాస్తువాహనానికి సంబంధించిన బీమా పత్రాల కాపీ, నియంత్రణ ప్రమాణపత్రం కింద పొల్యూషన్ సర్టిఫికెట్, ఆర్‌సీ కాపీ కావాలి.డ్రైవింగ్ లైసెన్స్



కాపీయజమాని చిరునామా రుజువు. ఇది మీ రేషన్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్ లేదా పాస్‌పోర్ట్ కావచ్చు.ప్రాథమికంగా ఏదైనా రకమైన వ్యక్తిగత ధ్రువీకరణ పత్రంరుణం ఇంకా పెండింగ్‌లో ఉంటే మీ బ్యాంక్ నుండి క్లియరెన్స్ లెటర్.ధ్రువీకరణ ప్రక్రియ కోసం మీరు అన్ని ఒరిజినల్ డాక్యుమెంట్‌లను తీసుకువెళ్లడం మంచిది.ఎన్‌సీఆర్‌బీ, ట్రాఫిక్ డిపార్ట్‌మెంట్ రెండింటి నుంచి ఎన్ఓసిని పొందడం చాలా సారూప్యంగా ఉంటుంది.దరఖాస్తు ఇలామీరు అవసరమైన ఎన్ఓసీ లను పొందిన తర్వాత ఫారం 28- ఇది గ్రాంట్ ఆఫ్ సర్టిఫికేట్, నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ కోసం దరఖాస్తును సంబంధిత ఆర్‌టీఓ వద్ద ఫైల్ చేయాలి.రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ కాపీతో పాటు రహదారి పన్ను చెల్లింపునకు ఆధారాలు (వాణిజ్య వాహనాలకు మాత్రమే), చెల్లుబాటు అయ్యే బీమా పత్రాలు, ట్రాఫిక్ పోలీసుల ఎన్ఓసీతో దరఖాస్తు చేయాలి.ఈ పత్రాలన్నింటినీ సేకరించిన తర్వాత మీరు ఆర్‌టీఓకు సమర్పించి, వర్తించే రుసుములను చెల్లించాలి. ఒకసారి పూర్తి చేస్తే ఎన్ఓసీ రావడానికి కొన్ని రోజులు పడుతుంది. మీరు ఎన్ఓసీ పొందిన వెంటనే మీరు మీ కారును కొత్త రాష్ట్రంలో మళ్లీ నమోదు చేయమని అభ్యర్థించవచ్చు.బదిలీ తర్వాత నమోదు ఇలామీ వాహన నమోదు కోసం స్థానిక ఆర్‌టీఓను సంప్రదించాలి. రాష్ట్రం నుంచి అసలు రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్‌రిజిస్ట్రేషన్

# షాకింగ్ ధరతో బీవైడీ సీల్ నుంచి నయా ఈవీ కారు రిలీజ్.. బుకింగ్స్ ఓపెన్

తాజాగా బీవైడీ సీల్, ఫోర్ డోర్ ఎలక్ట్రిక్ కారు రూ. 41 లక్షల ప్రారంభ ధరతో భారతదేశంలో విడుదల చేసింది. ఈ6 ఎంపీవీ, అట్టో 3 ఎస్‌యూవీ తర్వాత భారతీయ మార్కెట్లో కంపెనీ విడుదల చేసిన మూడో కారు ఇదే. బీవైడీ రూ. 1.25 లక్షల బుకింగ్ మొత్తానికి బుకింగ్‌లను కూడా ప్రారంభించింది. అలాగే ఏప్రిల్ 2024 నుంచి డెలివరీలను ప్రారంభించాలని భావిస్తుంది. భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం విపరీతంగా పెరిగింది. పెరిగిన వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని కంపెనీలు ఎప్పటికప్పుడు సరికొత్త ఈవీ మోడల్స్‌ను మార్కెట్‌లోకి లాంచ్ చేస్తున్నాయి. ముఖ్యంగా ఈవీ కార్లను టాప్ కంపెనీలు కూడా భారత మార్కెట్‌లో రిలీజ్ చేస్తున్నాయి. తాజాగా బీవైడీ సీల్, ఫోర్ డోర్ ఎలక్ట్రిక్ కారు రూ. 41 లక్షల ప్రారంభ ధరతో భారతదేశంలో విడుదల చేసింది. ఈ6 ఎంపీవీ, అట్టో 3 ఎస్‌యూవీ తర్వాత భారతీయ మార్కెట్లో కంపెనీ విడుదల చేసిన మూడో కారు ఇదే. బీవైడీ రూ. 1.25 లక్షల బుకింగ్ మొత్తానికి బుకింగ్‌లను కూడా ప్రారంభించింది. అలాగే ఏప్రిల్ 2024 నుంచి డెలివరీలను ప్రారంభించాలని భావిస్తుంది. ఈ నేపథ్యంలో బీవైడీ సీల్ కారు గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. చైనా ఆధారిత ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ బీవైడీ ప్రస్తుతం ప్రపంచంలోనే అగ్రగామిగా ఉన్న ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ. భారతీయ మార్కెట్లో సీల్ 4 డోర్ ఎలక్ట్రిక్ కారును ప్రారంభించింది. భారతదేశం జపాను అధిగమించి ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆటోమోటివ్ మార్కెట్‌గా అవతరించింది. అలాగే ప్రస్తుతం వేగంగా వృద్ధి చెందుతోంది. అలాగే బీవైడీ కూడా టెస్లాను అధిగమించి ప్రపంచంలోనే నంబర్ వన్ ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థగా అవతరించింది. భారత మార్కెట్లో టెస్లా రీ ఎంట్రీకి ముందు భారతదేశంలో ఎలక్ట్రిక్ కార్ స్పేస్లో ప్రారంభ ఆధిపత్యాన్ని నెలకొల్పడానికి బీవైడీ ప్రయత్నిస్తోంది. భారతీయ మార్కెట్లో రిలీజ్ చేసిన సీల్ కారు ఈ-ప్లాట్ఫారమ్ 3.0 ఆధారంగా రూపొందించారు. ఈ కారు 0.219సీడీకు సంబంధించిన తక్కువ డ్రాగ్ కోఎఫిషియంట్‌తో వస్తుంది. ఇది 50:50 యాక్సిల్ లోడ్ పంపిణీనిచేస్తుంది. కంపెనీ మూడు వేరియంట్లు మరియు నాలుగు కలర్ ఆప్షన్లలో సీలు భారతీయ మార్కెట్లో విడుదల చేసింది. డైనమిక్, ప్రీమియం, పెర్ఫార్మెన్స్ అనే వేరియంట్లను పరిచయం చేశారు. ఈ కారు ఆర్కిటిక్ బ్లూ,



అరోరా వైట్, అట్లాంటిస్ గ్రే, కాస్మోస్ బ్లాక్ రంగుల్లో అందుబాటులో ఉంటుంది. సీల్ మూడు వేరియంట్లు వేర్వేరు పవర్ అవుట్ పుట్‌లతో పాటు రేంజ్‌లతో వస్తుంది. ఎంట్రీ లెవల్ డైనమిక్ వేరియంట్ రియర్ -వీల్ డ్రైవ్ సెటప్ మరియు 61.44 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్‌తో వస్తుంది. ఇది 201.15 బీహెచ్‌పీ, 310 ఎన్ఎం టార్క్ న్ను ఉత్పత్తి చేస్తుంది. ఇది 510 కిమీల పరిధిని అందిస్తుంది. అలాగే 7.5 సెకన్లలో 0 నుంచి 100 కిమీ వేగాన్ని అందుకోగలదు. మిడ్-లెవల్ ప్రీమియం వేరియంట్ వెనుక చక్రాల డ్రైవ్ సెటప్ 82.56 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్‌తో వస్తుంది. ఇది 308.43 బీహెచ్‌పీ, 360 ఎన్ఎం టార్క్ న్ను ఉత్పత్తి చేస్తుంది. ఇది 650 కిమీల పరిధిని అందిస్తుంది. 5.9 సెకన్లలో 0 నుండి 100 కిమీ వేగాన్ని అందుకుంటుంది. లైన్ పెర్ఫార్మెన్స్ వేరియంట్‌లో ఆల్-వీల్ డ్రైవ్ సెటప్‌తో పాటు 82.56 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్‌తో వస్తుంది. ఈ వేరియంట్ 522.99 బీహెచ్‌పీ పవర్‌తో 360 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది 580 కిమీల పరిధిని అందిస్తుంది. ఈ కారు 3.8 సెకన్లలో 0 నుంచి 100 కిమీ వేగాన్ని అందుకుంటుంది. ఈ కారు వేరియంట్‌ను బట్టి రూ. 41,00,000 నుంచి రూ.51,00,000 వరకూ ఉంటుంది. యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డు రూల్స్ మార్చింది మరిన్ని బిజినెస్ వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి



# ప్రకృతి చికిత్సతో రుగ్మతలు దూరం

## రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

## అక్యుప్రెషర్ అండ్ మ్యాగ్నెటిక్ ఉచిత చికిత్స శిబిరం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 6 ఆరోగ్య పరిరక్షణకు మంచి జీవన విధానాలను అనుసరించాలని లయన్స్ క్లబ్ గవర్నర్ హనుమాండ్ల రాజారెడ్డి అన్నారు. బుధవారం రోజున రాయికల్ పట్టణంలో ని పద్మశాలి కళ్యాణ మండపం శ్రీ శివ భక్త మార్కండేయ దేవాలయంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అక్యుప్రెషర్ అండ్ మ్యాగ్నెటిక్ ఉచిత చికిత్స శిబిరం ను ప్రారంభించారు. ఈ శిబిరం మార్చి 6 నుండి 11వ తేదీ వరకు డాక్టర్ సురేందర్ సింగ్ (ఎండి ఇన్ ఎసియు) ఆధ్వర్యంలో మొత్తం 6 రోజులు నిర్వహిస్తారు. ఇందులో మెడ నొప్పి, తలనొప్పి, కీళ్ల నొప్పులు, కళ్ళు, రక్తపోటు, మధుమేహం, అసిడిటీ, మోకాళ్ళ, నొప్పులు, నడుము నొప్పి, తుంటినొప్పి, ఆర్థరైటిస్, అస్తమా, బ్రాంకటేష్ బ్రాంక టిస్మె, నిద్రలేమి, థైరాయిడ్, చెవి మరియు ముక్కు సంబంధిత సమస్యలు మరెన్నో 100 పైగా సమస్యలకు చికిత్స చేస్తారు. చికిత్స కొరకు పేరు నమోదు చేసుకున్నవారు నామమాత్ర రుసుము 100 రూపాయలు చెల్లించి (ఆరు రోజుల కొరకు) ప్రతిరోగి కి 15 నుండి 20 నిమిషాల వరకు చికిత్స చేయబడునని, ఏ వయస్సు వారైనా ఈ శిబిరానికి వచ్చి చికిత్స పొందవచ్చును ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ సురేందర్ సింగ్ చెప్పారు. ఈ శిబిరంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల ఆది రెడ్డి, కార్యదర్శి మోసారపు శ్రీకాంత్, కోశాధికారి గంట్యాల ప్రవీణ్, డాక్టర్లు సురేందర్ సింగ్, మనీష్, రాజ్ రోహిత్ తదితరులు పాల్గొన్నారు.



# యాదాద్రి భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం సన్నహాగా సదస్సు కు ఎమ్మార్పీఎస్, ఎం జె ఎఫ్, అనుబంధ సంఘాల నాయకులు తరలి వెళ్లారు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 06 యాదాద్రి భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం సన్నహాగా సదస్సు కు ఎమ్మార్పీఎస్, ఎం జె ఎఫ్, అనుబంధ సంఘాల నాయకులు చౌటుప్పల్ మండలం నుండి భువనగిరి కి తరలి వెళ్లడం జరిగింది. ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాట్లాడుతూ చౌటుప్పల్, లక్కారం, పంతంగి, ఎమ్మార్పీఎస్ నాయకులు సుమారు 30 మంది సన్నహాగా సదస్సు పోవడం జరిగింది. 30 సం రాల ఎస్సీ వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేసిన వ్యక్తి మందకృష్ణ మాదిగ ఉన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మందకృష్ణ మాదిగ రావడం జరుగుతుంది. జిల్లాలోని ఎమ్మార్పీఎస్, ఎం జె ఎఫ్, వికలాంగుల సంఘం, తదితరులు నాయకులు పాల్గొనడం జరిగింది...



# మసీద్,ఖబ్రస్తాన్లలో సౌకర్యాలు కల్పించాలి

## -ఏఐఎంఐఎం పట్టణ అధ్యక్షులు షబ్బరొద్దీన్ -

మందమర్రి మార్చి 6: వార్త మిర్రర్ ప్రతినిధి ఈనెల 10 వ తేదీ నుండి ముస్లింల పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం అవుతున్న%శీ% దున ముస్లిం సోదరుల సౌకర్యార్థం మసీద్,ఖబ్రస్తాన్ లలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఏఐఎంఐఎం పట్టణ అధ్యక్షులు ఎండి షబ్బరుద్దీన్ కోరారు.ఈ మేరకు పట్టణ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు కు బుధవారం వినతి పత్రం అందజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో నెల రోజుల పాటు ముస్లిం సోదరులు మసీద్ లలో ప్రార్థనలు చేసుకోవడం జరుగుతుందని దీనిని దృష్టిలో పెట్టుకొని పట్టణంలోని 4 మసీద్ లు,మండలంలోని గ్రామాలలో ఉన్న మసీద్ ల వద్ద ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టాలని,తాగునీటి సౌకర్యం కల్పించి మసీద్ ల వద్ద పరిశుభ్ర వాతావరణం కల్పించాలని కోరారు.అలాగే ఖాబ్రస్తాన్ ల చుట్టూ చెత్త చెదారం లేకుండా శుభ్రం చేయాలని అంతే కాకుండా వీది దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు నిజాముద్దీన్,నియాజ్,సమీర్ యూసుఫ్ లు,పాల్గొన్నారు.



# సాయి సన్నిధిలో కుందూరు రఘువీర్ రెడ్డి ప్రత్యేక పూజలు

## ఘనంగా సన్మానించిన మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి

చింతపల్లి, వార్తమిర్రర్ మార్చి 6బుధవారం దేవరకొండ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మీటింగ్ కు విచ్చేసిన టీపీసీసీ నాయకుడు కుందూరు రఘువీర్ రెడ్డి చింతపల్లి సాయిబాబా దేవాలయంలో ప్రత్యేకపూజలలో పాల్గొని, వేదపండితుల ఆశీర్వచనం స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా చింతపల్లి మాజీ సర్పంచ్ మాచర్ల యాదగిరి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు గోవిందు రవికుమార్, సీనియర్ నాయకులు సిద్ధిక్ బాబా తదితరులు పాల్గొనడం జరిగింది.